


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1






సంపుటి :14 సంచిక :03 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ :మహేష్ యాదవ్ 03-01-2026 పేజీలు :12 వెల :03/-


## రణరంగాన్ని తలపించిన జల్లికట్టు యువకులకు గాయాలు

తిరుపతి,జనవరి2 పల్లె వెలుగు :




తిరుపతి జిల్లాలోని చంద్రగిరి మండలం శానంభట్లలో న్యూఇయర్, సంక్రాంతి పండుగ సందర్భంగా సంప్రదాయ జల్లికట్టు (పశువుల పండుగ) వేడుకలు ఇవాళ(శుక్రవారం) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలో వేగంగా పరిగెత్తే కోడె గిత్తలను యువకులు నిలువరించడానికి ప్రయత్నించడంతో పల్లె వీధులు రణరంగంగా మారాయి.ఈ జల్లికట్టు వేడుకల్లో పశువులను క్రమంగా నిలువరించే సమయంలో ఇద్దరు యువకులు తీవ్ర గాయాల పాలయ్యారు. పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. జల్లికట్టులో గాయపడినవారిని 108 అంబులెన్స్ ద్వారా తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు.గతంలో పల్లెలోని పశువులతో జల్లికట్టు జరిగేది. కానీ కొత్త సంప్రదాయం ప్రకారం ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కరా?టకల నుంచి సుమారు 200 కోడె గిత్తలను యువకులు ఊరులోని వీధుల్లో పరిగెత్తించారు. ఈ విధానం ప్రమాదకరంగా మారింది. అయితే, రెండు సంవత్సరాల క్రితం ఊరి పెద్దలు కలెక్టర్, పోలీసులకు ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అధికారులు కనీస చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు. జల్లికట్టు సమయంలో ఇరుకువీధుల్లో పదునైన కొమ్ములతో గిత్తలను పరిగెత్తించడంతో ఈ ప్రమాద తీవ్రత పెరిగింది. ఈ క్రమంలో గ్రామంలో 80 మంది పోలీసులు కట్టుదిట్టంగా భద్రత ఏర్పాటు చేశారు. ఈ వేడుకను దగ్గరుండి పోలీసులు పర్యవేక్షించారు.

## పెట్టుబడుల సాధనలో ఏపీ మరో రికార్డు

అమరావతి, జనవరి2 పల్లె వెలుగు :




బ్యాంక్ ఆఫ్ బరోడా తాజా నివేదికలో పెట్టుబడుల సాధనలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెంబర్‌వన్‌గా నిలిచింది. ఇందుకు సంబంధించిన నివేదికను ప్రస్తావిస్తూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ ట్వీట్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకెళ్తుందని అంటూ ఈ విషయాన్ని లోకేశ్ పంచుకున్నారు. 2025- 2026 ఆర్థిక సంవత్సరంలో తొమ్మిది నెలల్లోనే దేశవ్యాప్తంగా ప్రకటించిన పెట్టుబడుల్లో 25.3 శాతం ఆంధ్రప్రదేశ్ ఆకర్షించిందని తెలిపారు మంత్రి నారా లోకేశ్.13.1 శాతంతో ఒరిస్సా, 12.8 శాతంతో మహారాష్ట్రాలకు రెండు, మూడు స్థానాలు వచ్చాయని వెల్లడించారు. దేశం మొత్తం పెట్టుబడుల్లో 51.2 శాతం ఈ మూడు రాష్ట్రాలు సాధించాయని వివరించారు. దేశవ్యాప్తంగా పెట్టుబడి ప్రకటనలు 26.6 లక్షల కోట్లు అని ఈ నివేదికలో పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే దేశవ్యాప్తంగా 11.5 శాతం వృద్ధి సాధించిందని చెప్పుకొచ్చారు. వేగవంతమైన నిర?యాలు, స్థిరమైన విధానాలే ఏపీ విజయానికి కారణమని తెలిపారు.పోర్టులు, ఇండస్ట్రీయల్ కారిడార్లు, లాజిస్టిక్స్, ఎనర్జీ, డిజిటల్ మౌలిక వసతులపై ఏపీ దృష్టి సారించిందని పేర్కొన్నారు. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ రెన్యూవబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు, మొబిలిటీ రంగాల్లో ఏపీకి భారీ పెట్టుబడులు వస్తున్నాయని వివరించారు. దేశంలోనే పెట్టుబడులకు కేంద్ర బిందువుగా ఏపీ మారిందని చెప్పుకొచ్చారు. కనెక్టివిటీ, ఫ్రెండ్లీ పాలసీలు కలిగి ఉండటంతోనే ఏపీ తొలి ఎంపికగా మారిందని వెల్లడించారు. భారతదేశ పారిశ్రామిక అభివృద్ధికి ఏపీ రథసారథి అంటూ ఎక్స్‌లో మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు.

## టోల్ వసూళ్లను నిలిపేయండి.. కేంద్రమంత్రికి టీడీపీ ఎంపీ విజ్ఞప్తి

అమరావతి, జనవరి 2 పల్లె వెలుగు :




సంక్రాంతి సందర్భంగా టోల్‌ప్లాజాలో టోల్ వసూళ్లను నిలిపివేయాలంటూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని టీడీపీ ఎంపీ సనా సతీష్ కోరారు. సంక్రాంతికి హైదరాబాద్, ఇతర ప్రాంతాల నుంచి లక్షలాది మంది ఏపీలోని సొంత గ్రామాలకు వస్తారని.. ఫలితంగా హైదరాబాద్-విజయవాడ రహదారిపై విపరీతమైన రద్దీ ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని టోల్ వసూళ్లు నిలిపివేయాలని కేంద్రాన్ని కోరారు. సంక్రాంతి పండుగ కారణంగా హైదరాబాద్‌లో ఉంటున్న ఏపీ వాసులు పెద్ద ఎత్తున తమ తమ స్వస్థలాలకు వెళ్తుంటారని.. ఫలితంగా హైదరాబాద్-విజయవాడ రహదారిపై తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందన్నారు ఎంపీ సనా సతీష్. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. పంతంగి, కొర్లపహడ్, చిల్లకల్లు, కీసర టోల్ ప్లాజాల వద్ద విపరీతమైన రద్దీ ఏర్పడి గంటల తరబడి ట్రాఫిక్ స్తంభించిపోతుందన్నారు.

## జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదు -మంత్రి నారాయణ ఫైర్

అమరావతి ,జనవరి2 పల్లె వెలుగు :



వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో అమరావతిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ఇవాళ(శుక్రవారం) నేలపాడులో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధాని 29 గ్రామాల్లో మౌలిక సదుపాయలను రూపకల్పన చేయనుంది సీఆర్డీఏ. ఈ క్రమంలో నేలపాడు, మల్కాపురం గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. నేలపాడు గ్రామంలో మౌలిక సదుపాయాలపై ప్రజాభిప్రాయ సేకరణ గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి నారాయణ. రాజధాని పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రూ.48 వేల కోట్లకు 2019లో టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. రూ.9 వేల కోట్ల విలువైన పనులు జరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వం రూ.3000కోట్ల చెల్లింపులను పెండింగ్‌లో పెట్టిందని ఆరోపించారు. గత ప్రభుత్వం వారి కాంట్రాక్టులు కూడా రద్దు చేయలేదని ప్రస్తావించారు. మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ టెండర్లు పిలిచామని గుర్తుచేశారు. అమరావతిలో వర్షాలతో రెండు నెలలు పనులు జరుగలేదని చెప్పుకొచ్చారు మంత్రి నారాయణ.

## 'వికెట్ పల్స్'.. ముంబై ఇండియన్స్ కొత్త జెర్సీ చూశారా..?

అమరావతి, జనవరి 2 పల్లె వెలుగు :




జనవరి 9 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలో ముంబై ఇండియన్స్ జట్టు బరిలోకి దిగనుంది. ఈ నేపథ్యంలో డబ్ల్యూపీఎల్ 2026 కోసం ఎంఐ కొత్త జెర్సీని విడుదల చేసింది.ఐపీఎల్, డబ్ల్యూపీఎల్.. లీగ్ ఏదైనా ముంబై ఇండియన్స్‌కు ఉండే ఫాలోయింగే వేరు. జనవరి 9 నుంచి మహిళల ప్రీమియర్ లీగ్ ప్రారంభం కానుంది. హర్మన్ ప్రీత్ కౌర్ నాయకత్వంలో ముంబై ఇండియన్స్ జట్టు బరిలోకి దిగనుంది. ఈ నేపథ్యంలో డబ్ల్యూపీఎల్ 2026 కోసం ఎంఐ కొత్త జెర్సీని విడుదల చేసింది. ఈ సారి జెర్సీలో ముంబై నగర వేగాన్ని, సముద్రపు అలల సవ్వడిని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా డిజైన్ చేయించారు. ముంబై ఇండియన్స్ తాజాగా విడుదల చేసిన జెర్సీలో ఐకానిక్ బ్లూ అండ్ గోల్డ్ రంగులతో పాటు కోరల్ రంగును కూడా జోడించారు. ఈ డిజైన్‌కు 'వికెట్ పల్స్' అని పేరు పెట్టారు. ముంబై లోకల్ ట్రైన్ల వేగం, అరేబియా సముద్రపు అలల కదలికల నుంచి ఈ డిజైన్‌ను రూపొందించినట్లు జట్టు యాజమాన్యం తెలిపింది. ఈ జెర్సీ కేవలం ఒక యూనిఫామ్ మాత్రమే కాదని, ముంబై ప్రజల సంకల్పానికి, ముంబై ఇండియన్స్ పోరాట పటిమకు ప్రతీక అని వారు పేర్కొన్నారు.

## మోదీకి క్షమాపణ చెప్పాల్సిందే.. కూనంనేనిపై బండి సంజయ్ ఫైర్

అమరావతి ,జనవరి2 పల్లె వెలుగు :




ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు మాత్రం రాజకీయ ధూషణలకే పరిమితమై ప్రజల విశ్వాసాన్ని కోల్పోయాయని విమర్శలు చేశారు. తక్షణమే ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్, జనవరి2 : ప్రధానమంత్రి నరేంద్రమోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య అసెంబ్లీలో ఇలాంటి మాటలకు ఎలాంటి స్థానం లేదని చెప్పుకొచ్చారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు బండి సంజయ్. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం ప్రజాదరణను కోల్పోయిందని విమర్శించారు. ఇలాంటి బాధ్యతలేని, అభ్యంతరకరమైన భాషే ఇందుకు ప్రధాన కారణమని ఆక్షేపించారు. తెలంగాణ అసెంబ్లీలో అలాంటి వ్యాఖ్యలను అనుమతించడమే కాకుండా ఆ మాటలను ఆస్వాదిస్తూ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నవ్వడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ధ్వజమెత్తారు బండి సంజయ్.

## భారత్ భద్రతకు ముప్పు.. జైశంకర్‌కు బలోచ్ నేత సంచలన లేఖ

జనవరి2 పల్లె వెలుగు :




పాకిస్థాన్ నుంచి 2025 మేలో తాము స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నామని బలోచ్ నేత తమ లేఖలో గుర్తుచేశారు. 2026 మొదటి వారంలో '2026 బలోచిస్థాన్ గ్లోబల్ డిప్లొమాటిక్ వీక్'ను బలూచిస్థాన్ రిపబ్లిక్ జరుపుకోనున్నట్లు కూడా ఆయన ప్రకటించారు. భారత్ భద్రతకు ముప్పు.. జైశంకర్‌కు బలోచ్ నేత సంచలన లేఖ ఇస్లామాబాద్: బీజింగ్-ఇస్లామాబాద్ మధ్య పెరుగుతున్న సంబంధాలపై బలోచిస్థాన్ ముఖ్య నేత, మానవ హక్కుల కార్యకర్త మీర్ యార్ బలోచ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499
శనివారం 03-01-2026

## సిపిఐ నంద్యాల జిల్లా సమితి అత్యవసర సమావేశము.

పల్లె వెలుగు నంద్యాల రూరల్.



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా సమితి అత్యవసర సమావేశం 3-1-2026 తేదీ శనివారం ఉదయం 11 గంటలకు పట్టణంలోని సిపిఐ కార్యాలయము ( స్వామి రెడ్డి భవన్ )నందు జరుగును. ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కే రామాంజనేయులు , సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పి రామచంద్రయ్య, ముఖ్యఅథితులుగా పాల్గొనేదరు. కావున జిల్లా సమితి సభ్యులు ఆహ్వానితులు సకాలంలో హాజరు కావలసినదిగా కోరుతున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు.

## రాష్ట్ర కుర్నిసాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎన్ఎండి ఫిరోజ్.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కుర్నిసాలి సంఘం 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కుర్నిసాలి సంఘం సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో కుర్నిసాలి సంఘం ఐక్యంగా ఉంటూ, సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయమని కొనియాడారు. సంఘం అభివృద్ధికి మరియు సభ్యుల సంక్షేమానికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో కుర్నిసాలి సంఘం అధ్యక్షులు ఆడికే శివప్ప, ఉపాధ్యక్షులు ఛాయా రంగప్ప, కార్యదర్శి మాచాని. బాల సుధాకర్, కోశాధికారి ఆడికే శంకర్ మరియు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కొత్త పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం



పాణ్యం జనవరి 2 పల్లె వెలుగు:

పాణ్యం మండలం గోరుకల్లు గ్రామంలో శుక్రవారం రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ తహసిల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి గ్రామ టిడిపి నాయకుడు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంద్యాల రవికుమార్ ఆధ్వర్యంలో 280 పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సరి చేస్తుందన్నారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించటంతో పాటు రాజముద్రతో అందించే పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు భరోసా కలిగిస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భవిష్యత్ లో రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా పొందేందుకు ఈ పాస్ పుస్తకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. భూ యజమానుల ఫోటోలతో కూడిన పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం పంపిణీ చేయడం మంచి కార్యక్రమమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాము,రెవెన్యూ అధికారులు,రైతులు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో బయో రిసోర్స్ సెంటర్ల పాత్ర కీలకం





-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో బయో రిసోర్స్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో సహజ వ్యవసాయం జాతీయ మిషన్ సహకారంతో ఏర్పాటు చేసిన బయో రిసోర్స్ సెంటర్ ను జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సహజ వ్యవసాయం జాతీయ మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా జిల్లాలో సహజ వ్యవసాయ విస్తరణకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నామన్నారు. బయో రిసోర్స్ సెంటర్ల ద్వారా జీవామ ృతం, ఘనజీవామ ృతం, దశపరి? కషాయం వంటి సహజ ఎరువులను స్థానికంగా తయారు చేసి అందిస్తాయని తెలిపారు. సహజ వ్యవసాయం ద్వారా వ్యవసాయంలో ఖర్చులు తగ్గి, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు రసాయన ఎరువులు, పురుగుమందులపై ఆధారపడకుండా ప్రక ృతి సిద్ధమైన విధానాలను అవలంబించి ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తికి, పర్యావరణ పరిరక్షణకు దోహదం చేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ రైతులకు దీర్ఘకాలిక లాభాలు చేకూర్చే విధంగా పలు కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఈ బయో రిసోర్స్ సెంటర్ ద్వారా రైతులు స్వయం సమ ృద్ధి సాధించే దిశగా ముందడుగు పడుతుందన్నారు. సహజ వ్యవసాయ విధానాలను అవలంబించి పర్యావరణ పరిరక్షణతో పాటు స్థిరమైన వ్యవసాయ అభివ ృద్ధి సాధించాలని ఎమ్మెల్యే రైతులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు, తడకనపల్లె సర్పంచ్ సహేరాబి, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.జుబేదాబి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం పాతాళ గంగ మెట్ల మార్గంలో చిరుత హాల్ చల్

-పూజారి సత్యనారాయణ శాస్త్రి ఇంటి ఆవరణలో చిరుతపులి కలకలం
-సీసీ కెమెరా లో రికార్డ్ అయిన ద ృశ్యాలు
-గత సంవత్సరం ఇదే జనవరిలో పూజారి సత్యనారాయణ శాస్త్రి ఇంటిలోకి ప్రవేశించిన చిరుతపల్లి
-మళ్లీ కొత్త సంవత్సరం ఇదే జనవరిలో అర్ధరాత్రి పూజారి సత్యనారాయణ శాస్త్రి ఇంట్లోకి ప్రవేశించిన చిరుత పులి సీసీ కెమెరా లో రికార్డ్ అయిన ద ృశ్యాలు




పల్లె వెలుగు శ్రీశైలం

నంద్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలో మరోసారి చిరుత పులి సంచరించింది శ్రీశైలం పాతాళ గంగ మెట్ల మార్గంలో పూజారి సత్యనారాయణ ఇంటి ఆవరణలో అర్ధరాత్రి చిరుత పులి ప్రవేశించింది చిరుత పులి ద ృశ్యాలు సీసీ కెమెరా లో రికార్డు అయినవి ఉదయం చూసి కుటుంబ సభ్యులు షాక్ గురయ్యారు తాము రాత్రిపూట వరండాలో పడుకొని ఉంటే తమపై దాడి చేసేదేమోనని భయాందోళనకు గురయ్యారు గత సంవత్సరం కూడా పూజారి సత్యనారాయణ ఇంట్లోకి చిరుత పులి ప్రవేశించింది అప్పుడు కూడా సీసీ కెమెరాలు చిరుత పులి ద ృశ్యాలు రికార్డ్ అయినవి మళ్లీ నూతన సంవత్సరం అదే జనవరిలో మళ్లీ పూజారి సత్యనారాయణ శాస్త్రి ఇంట్లోకి అర్ధరాత్రి మళ్లీ చిరుత పులి ప్రవేశించిన ద ృశ్యాలు సీసీ కెమెరాలు రికార్డు అయ్యాయి గత కొన్ని నెలలుగా శ్రీశైలం పరిసర ప్రాంతాల్లో నిత్యం చిరుత పులి సంచారం కలకలం రేపుతుంది. చిరుతపులి పలుమార్లు తరచూ క్షేత్రం పరిసర ప్రాంతాల్లోనే ఎక్కడో ఒకచోట చిరుత పులి సంచారాన్ని తాము చూసామంటూ స్థానికులు చెబుతున్నారు అయితే ఈవిషయంపై అటవీశాఖ అధికారులు,దేవస్థానం అధికారులు చిరుపులి తిరుగుతున్న ప్రదేశాల్లో రాత్రి సమయాల్లో స్థానికులు,భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తున్నారు మరోపక్క అటవీ ప్రాంతం దగ్గరలోనే ఉండడంతో చిరుత పులులు పలుమార్లు సంచరించడం పరిపాటిగా మారింది.

## రాయలసీమ నీటి హక్కుల కోసం చైతన్య గీతం

-చిన్నారి స్వరంలో రాయలసీమ నీటి ఆకాంక్ష..
-సాగునీటి ఉద్యమానికి చైతన్య స్వరం.
-రాయలసీమ నీటి హక్కులపై ఆడియో పాటను ఆవిష్కరణ చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



రాయలసీమ సస్యశ్యామలం చేసే దిశగా ప్రజలను మరింత చైతన్యవంతులను చేసి, పాలకులపై ఒత్తిడి పెంచే ఉద్దేశంతో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఒక చైతన్య గీతాన్ని ఆవిష్కరించింది. గత రెండేళ్లుగా సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన వార్షికోత్సవాల్లో పాల్గొంటున్న ఏడు సంవత్సరాల బాలుడు “యువన్” ఈ ఆడియో పాటను విడుదల చేశారు. నంద్యాల సమితి ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమితి కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు. ఈ సందరరేగా బొజ్జా మాట్లాడుతూ.. ఈ పాట రాయలసీమ సమాజంలో మరింత చైతన్యాన్ని కలిగించి, సాగునీటి హక్కుల సాధన దిశగా ప్రజలకు ప్రేరణనిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. గత 14 సంవత్సరాలుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి చేసిన కార్యక్రమాలను వివరించారు. ప్రజా చైతన్యమే లక్ష్యంగా సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన చేపట్టి రాయలసీమలో సాగునీటి ఉద్యమానికి బలమైన పునాది వేసిందని వీరు తెలిపారు. ఈ ఉద్యమ సూర్తితో గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ కుడి కాలువ, వేదవతి ఎత్తిపోతల పథకాలకు పాలనా అనుమతులు సాధించడంతో పాటు, పులికనుమ ప్రాజెక్టు సత్వర నిర్మాణం చేయించడంలోనూ, శ్రీశైలం కనీస నీటిమట్టం 854 అడుగులు ఉండేలా క ృషా? నది యాజమాన్య బోర్డు రూల్ కర్వ్ సాధించడంలో సమితి విజయం సాధించిన విషయాన్ని గుర్తు చేసారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న హంద్రీనీవా, తెలుగుగంగ, గాలేరు నగరి, వెలుగొండ ప్రాజెక్టుల అనుమతుల కోసం రాయలసీమ సాగునీటి సాధన సమితి అనేక ఉద్యమాలు నిర్వహించడం వలన ఈ ప్రాజెక్టులకు కేంద్రం నుండి అనుమతులు లభించాయని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టుల సత్వర పూర్తి కోసం ఉద్యమాలు కొనసాగిస్తున్న సమితి, రాయలసీమకు 30 రోజుల్లో 120 టీఎంసీల నీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ - బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ అసలు ఉద్దేశాన్ని దెబ్బతీసే ప్రభుత్వ చర్యలను అడ్డుకునే దిశగా సమితి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించిందని తెలిపారు. రాయలసీమలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారా చట్టబద్ధంగా 22 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 8 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందన్న విషయాన్ని వీరు గుర్తు చేశారు. ప్రభుత్వం ద ృష్టి సారిస్తే ఒకటి, రెండు సంవత్సరాల్లోనే పూర్తిస్థాయిలో సాగునీరు అందించవచ్చని వీరు స్పష్టం చేశారు. కానీ పాలకులు ఈ నిర్మాణాలను నిర్లక్ష్యం చేస్తూ, “గోదావరి--బనకచర్ల” పేరుతో లక్ష కోట్ల రూపాయల ఖర్చుతో రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని గత 70 ఏళ్లుగా కొనసాగుతున్న మోసాలనే కొనసాగిస్తున్నారని వీరు విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు యర్రం శంకర రెడ్డి, ఏర్వ రామచంద్రారెడ్డి, కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, కోశాధికారి చిరుకూరి వెంకటేశ్వర నాయుడు, ప్రచార కార్యదర్శి నిట్టూరు సుధాకర్ రావు, కార్యవర్గ సభ్యులు సౌదాగర్ కాశిం మియా, కొమ్మా శ్రీహరి, పట్నం రాముడు, రాఘవేంద్ర గౌడ్, న్యాయవాది అసదుల్లా మియా, జానోజాగో మెహబూబ్ భాష, మహమ్మద్ పర్వీజ్, మనోజ్ కుమార్ రెడ్డి, కాంట్రాక్టర్ లక్ష్మయ్య, సిద్దం శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శనివారం 03-01-2026

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499



# నంద్యాలలో వైసిపికి భారీ షాక్





-టిడిపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి ముఖ్య అనుచరుడు మరియు వైసిపి పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి పీవీ ప్రదీప్ రెడ్డి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. వైసిపి నంద్యాల పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి మరియు మాజీ ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డి ముఖ్య అనుచరుడు పీవీ ప్రదీప్ రెడ్డి ఆ పార్టీని వీడి, ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరారు. నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ఆధ్వర్యంలో ఆయన పార్టీ కండువా కప్పుకున్నారు. నంద్యాలలోని టిడిపి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పీవీ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న అభివ ృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై నమ్మకంతో పార్టీలో చేరుతున్న అన్నారు. అలాగే నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేస్తున్న విశేష క ృషి, అభివ ృద్ధి పనుల పట్ల ఆకర్షితులై ఈ నిర?యం తీసుకున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలు, క్రమశిక్షణ తనను ఎంతగానో ప్రభావితం చేశాయని అందుకే ఫిరోజ్ ఆధ్వర్యంలో ఈరోజు తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని అలాగే రాబోయే కౌన్సిలర్ ఎలక్షన్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు క ృషి చేస్తానని తెలిపారు. ఈ సందరరేగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రాష్ట్ర అభివ ృద్ధిని కాంక్షించి యువత, వివిధ పార్టీల నేతలు టిడిపి వైపు చూస్తున్నారని అన్నారు. పివి ప్రదీప్ రెడ్డి చేరికతో నంద్యాల పరిధిలో పార్టీ మరింత బలోపేతం అయిందన్నారు . పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈరోజు ప్రదీప్ రెడ్డి టిడిపి పార్టీలో చేరడంతో వారిపై మరింత బాధ్యత పెరిగిందని కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అలాగే భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రదీప్ రెడ్డి పని చేయాలన్నారు .టీడీపీ పార్టీలో చేరిన వారు సతీష్, వినోద్ కుమార్, మధు, నరేష్, శేఖర్, జైలాన్, షేక్షా, మధుమోహన్, మాలిక్, ఆదిశేష, రామచంద్రుడు, సుధాకర్, శశి, శ్రీను, నవీన్, రమణ, అబ్దుల్లా, మా భాష , వలి లతోపాటు 500 మంది తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 8 వార్డు టిడిపి ఇంచార్జి సుబ్రీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మునియార్ ఖలీల్, ఉప్పర సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పరి సురేష్ కుమార్, మాజీ కౌన్సిలర్ క ృపాకర్, అజ్మీర్, బోయ రామక ృష?, ఎబినేజర్, పోన్నాపురం కాలనీ సుబ్బయ్య, ప్రభాకర్ మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రదీప్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు.

# కొలిమిగుండ్లలో ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో సీఐకి నూతన సంవత్సర శుభాకాంక్షలు













కొలిమిగుండ్ల విలేఖరి( పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్:-

కొలిమిగుండ్ల పోలీస్ స్టేషన్ సీఐ మద్దినేని రమేష్ బాబు కి ఏఐటీయూసీ యూనియన్ మండల అధ్యక్షుడు వడ్డే మహేష్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా ఏఐటీయూసీ యూనియన్‌కు చెందిన ఆటో యూనియన్ సంఘం, తాపీ మేస్త్రి యూనియన్ సంఘం ప్రతినిధులు సీఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందరరేగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, కొలిమిగుండ్ల మండలంలో శాంతిభద్రతల పరిరక్షణలో సీఐ మద్దినేని రమేష్ బాబు ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్ట వ్యవస్థను సమర్థంగా నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. ముఖ్యంగా కార్మికులు, ఆటో కార్మికులు, తాపీ మేస్త్రిల సమస్యలపై సానుకూల ద ృక్పథంతో స్పందిస్తూ న్యాయం చేస్తున్నారని కొనియాడారు. అలాగే, నూతన సంవత్సరంలో కూడా పోలీస్ శాఖ,కార్మిక సంఘాల మధ్య సమన్వయం మరింత బలపడాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ కార్మికుల హక్కుల పరిరక్షణకు పోలీసులు సహకరించాలని యూనియన్ నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ నాయకులు, వడ్డే వెంకటయ్య,ఆటో యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీరంగ, ట్రెజరీ రాజు, సాంబ, కిషోర్, రమేష్,సంజీవ, వంశి, రామయ్య, ఆంజనేయులు, తాపీ మేస్త్రి యూనియన్ జీవయ్య, కంబగిరి, అభి, ఇంకా యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# భూ హక్కుల భద్రతకు కొత్త పుస్తకాలు కీలకం





మహానంది, పల్లె వెలుగు

భూ హక్కుల భద్రతకు కొత్త పట్టాదారు పుస్తకాలు ఎంతో కీలకమని మహానంది డిప్యూటీ తహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం మేజర్ గ్రామ పంచాయతీ గాజులపల్లె గ్రామ పరిధిలోని బసాపురంలో రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కొత్త పాసు పుస్తకాలు తీసుకునే రైతులు పాతవి వెనక్కి ఇచ్చి ఇవి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకురాలు గంగవరపు శశికళ కొండారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జి నరాల నాగేశ్వరరావు,భాష్యం రాముడు గౌడ్, వీఆర్వో చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కన్వీనర్ కంచర్ల శివ, వెంకట లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా కార్యకర్త మృత్తికి నివాళులు



మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం మసీదుపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త సరబు రాజేశ్వరుడు ఆచారి ( 61 ) అనారోగ్యంతో మ ృతి చెందారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి మ ృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేల సొంత డబ్బు అందజేశారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.?

## రెండు బైక్ లు ఢీ : ఒకరు మృతి



పాణ్యం జనవరి 2 పల్లె వెలుగు:

మండలంలోని కొనిదేడు గ్రామ రైస్ మిల్లు సమీపంలో రోడ్డు పై రెండు బైకులు ఢీకొన్న ఘటనలో ఒకరు మ ృతి.స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం సుమారు 11 గంటల ప్రాంతంలో కొనిదేడు గ్రామానికి చెందిన ఎం,వెంకట సుబ్బారెడ్డి తన మోటార్ సైకిల్ పై రోడ్డు దాటుతూ ఉండగా ఆలమూరు నుండి పాణ్యం వైపు వస్తున్న మరో బైకు వెనకాల ఢీకొట్టింది.దీంతో వెంకట సుబ్బారెడ్డి 64 అక్కడికక్కడే మ ృతి చెందాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.?

## రైతులకు పట్టాదార్ పాసుపుస్తకాల పంపిణీ



దొర్నిపాడు జనవరి 2 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండలంలోని బురారెడ్డిపల్లె గ్రామ రైతులకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాల నుశుక్రవారం తాసిల్దారు సుభద్ర ఆధ్వర్యంలో పంపిణీ చేసినట్లు వీఆర్వో నారాయణస్వామి తెలిపారు, ఈ సందరరేగా తాసిల్దార్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన 266 మంది రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను సచివాలయం నందు రైతుల సమక్షంలో పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు, పాసు పుస్తకాలలో చిన్న చిన్న పొరపాట్లు ఉన్నట్లు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మాధవ రైతులు పాల్గొన్నారు.

## డి ఐ జి ని కలిసిన టిడిపి నాయకుడు, కాకర్ల రమేష్ చౌదరి



దొర్నిపాడు జనవరి 2 పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడుమండలంలోని బురారెడ్డి పల్లె గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నాయకుడు న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి నూతన సంవత్సర సందరరేగా డిఐజి కోయ ప్రవీణ్ కుమార్ ను కలిసి శాలవతో సత్కరించారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గౌరవపూర్వకంగా డి ఐ జి నీ కలిసినట్లు ఆయన తెలిపారు,

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

శనివారం 03-01-2026


# భూవివాదాలకు పరిష్కారమే రీ సర్వే







**-ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 2 :**

భూవివాదాలకు పరిష్కార మార్గంగా కూటమి ప్రభుత్వం రీసర్వే పనులను చేపట్టడం జరిగిందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో జరిగిన ఒక సమావేశంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందఠరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెవెన్యూ రీ సర్వే భూ యజమానులకు ఎంతో ఉపయోగపడే ప్రక్రియ అని అన్నారు భూమికి సంబంధించి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి ప్రభుత్వ సేవలను సులభతరం చేస్తుందని అన్నారు రీ సర్వే వల్ల భూమికి సంబంధించి స్పష్టమైన కొలతలు తెలుస్తాయని అన్నారు భూమికి సంబంధించిన వివాదాలు తగ్గడంతో పాటు భూమిపై హక్కులు సురక్షితంగా ఉంటాయని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు సంక్షేమాన్ని ద ృష్టిలో ఉంచుకొని రీసర్వే పనులు రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారని, రీ సర్వే పనులను వేగవంతంగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకొని 2027 డిసెంబర్ నాటికి భూముల సర్వే పూర్తి చేయాలని కూడా లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు.రీ సర్వే పూర్తి అయిన గ్రామాలలో ఈనెల రెండవ తేదీ నుండి తొమ్మిదవ తేదీ వరకు ఆయా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన పరిస్థితులలో పాసుపుస్తకాల లో కేవలం రాజముద్ర ప్రభుత్వ ముద్రలు మాత్రమే ఉండేవని ఎమ్మెల్యే గుర్తు చేశారు. గత వైయస్సార్ ప్రభుత్వం హయాంలో ప్రజలు రైతులు నానా రకాలుగా ఇబ్బందులు పడ్డారని అన్నారు. రైతులకు ఎక్కడ జగన్ ప్రభుత్వంలో ఇంటి స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. రైతులు కష్టపడి సంపాదించుకున్న భూములపై పాసుపుస్తకాల లో జగన్ ఫోటోలు ముద్రించడం సరికాదన్నారు. రైతులు కష్టపడి సంపాదించుకున్న భూములపై జగన్ ఫోటోలు ముద్రించుకోవడాన్ని ఆయన తప్పు పట్టారు. ఇవేవీ వాళ్ల తాతల నాటి ఆస్తులు కావని అన్నారు. జగన్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే రైతుల భూములను తాకట్టు పెట్టి అమ్మేసేవారని ఎమ్మెల్యే విమర్శించారు. ప్రజలు ప్రధానంగా రైతులు ఈ విషయాన్ని గుర్తించి జగన్ పీడను వదిలించుకున్నారని అన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేసిన తర్వాత ఏదైనా అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ అధికారులకు మళ్లీ ఫిర్యాదు చేసుకోవచ్చు అని అన్నారు. భూవివాదాలకు సంబంధించి వ్యక్తిగత సమస్యలు ఉన్నప్పుడు అధికారులు ఏమి చేయలేరని అన్నారు. వాటిని కోర్టు ద్వారా పరిష్కరించుకున్న తర్వాత అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. భూ వివాదాలకు సంబంధించి వ్యక్తిగత సమస్యలు ఉన్నపుడు చాలామంది తన దగ్గరకు వస్తుంటారని అటువంటి వాటికి తానేమి చేయలేనని అన్నారు. భూములకు సంబంధించి రైతులు రెవెన్యూ అధికారులను సంప్రదించినప్పుడు అధికారులు సత్వరమే స్పందించి వాటి పరిష్కారానికి క ృషి చేయాలని అన్నారు. తహసిల్దార్ స్థాయిలో సమస్యలు పరిష్కారం కానప్పుడు జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని రెవెన్యూ యంత్రాంగానికి ఎమ్మెల్యే సూచించారు. బండి ఆత్మకూరు మండలంలో చెరువులు ఎక్కువగా ఉన్నాయని వాటికి సంబంధించి కట్టలు తూములు సరిగా లేవని అన్నారు. వాటిని మరమ్మత్తు చేయించాలని లక్ష్యంగా పెట్టుకున్నానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. చెరువుల భూములను అక్రమంగా ఆక్రమించుకుంటే అటువంటి వాటికి తాను ఏమి చేయలేనని,అటువంటి వాటికి మద్దతు ఇవ్వనని అన్నారు. ఈ ప్రాంతంలో తెలుగు గంగ ప్రాజెక్టు రానప్పుడు రైతుల పరిస్థితి దుఠరేంగా ఉండేదని అన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చలవ వల్ల తెలుగు గంగ ప్రాజెక్టు ఏర్పాటు కావడంతో రైతులు రెండు కార్లు పంటలు పండించుకుంటూ ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలుగు గంగ ప్రాజెక్టు ఏర్పాటు కాక మునుపు రైతులు కడుపునిండా తినే దానికి కూడా ఇబ్బందికరమైన పరిస్థితులు గతంలో ఉండేవని, ప్రస్తుతం ఈ ప్రాంత రైతులు పదిమందికి అన్నం పెట్టే స్థాయికి వచ్చారంటే అది ఎన్టీ రామారావు చలవ వ ల్లేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధినాయకత్వం సహకారం, అధికారుల సూచనలు, సలహాలతో కూటమి ప్రభుత్వం మరింత ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ బత్తుల కార్తీక్ అనారోగ్యంగా ఉన్నప్పటికీ, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీని ద ృష్టిలో ఉంచుకొని సమావేశానికి హాజరైనందుకు ఎమ్మెల్యే బుడ్డా జాయింట్ కలెక్టర్ కు క ృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం పలువురు రైతులకు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తో పాటు జాయింట్ కలెక్టర్ పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ కడప కాల్వ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, నంద్యాల తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఇంచార్జి కంచర్ల సురేష్ రెడ్డి, తహసీల్దార్ పద్మావతమ్మ, ఎస్ఐ జగన్మోహన్,డిప్యూటీ ఎంపీడీవోలు పురుషోత్తం, చంద్రమౌళి,పంచాయతీరాజ్ హౌసింగ్, గ్రామీణ నీటిపారుదల శాఖ ఇంజనీర్లు వెంకట్ రాముడు వాసుదేవుడు లక్ష్మీనరసింహ, పంచాయతీ కార్యదర్శి భార్గవి తో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జైన్ పరిశ్రమ ప్రారంభానికి ముందడుగు




**-జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు.**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు జనవరి 2 :**

జూపాడు బంగ్లా మండలం తంగడంచ గ్రామ పరిధిలో ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమగ్రంగా కల్పించి పరిశ్రమ ప్రారంభానికి తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక వీడియో కానారేన్స్‌లో జైన్ ఇరిగేషన్ సంస్థ ఉత్పత్తి కార్యకలాపాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందఠరేగా పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యువరాజ్ మాట్లాడుతూ సుమారు 623.40 ఎకరాల విస్తీర?ంలో విస్తరించి ఉన్న జైన్ ఇరిగేషన్ సంస్థలో డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాల తయారీతో పాటు ఫ్రూట్ జ్యూస్ పరిశ్రమ పనులు ప్రారంభించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను అత్యవసర ప్రాతిపదికన సమకూర్చాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ముచ్చుమర్రి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నుండి సుమారు 17 కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా 0.155 టీఎంసీ నీటి సరఫరా కోసం అవసరమైన అంచనా వేసిన రూ.15 కోట్లను జైన్ ఇరిగేషన్ సంస్థే భరిస్తుందని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే నందికొట్కూరు నుంచి ఓర్వకల్లు పరిశ్రమల హబ్‌కు వెళ్లే పైప్‌లైన్ ద్వారా నందికొట్కూరు ప్రాంతం నుండి జైన్ పరిశ్రమకు నీటిని డ్రా చేసుకునే అవకాశాలపై సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని జిల్లా కలెక్టర్‌ను సూచించారు. జైన్ ఇరిగేషన్ పరిశ్రమకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు 133 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ట్రాన్స్‌ఫార్మర్లు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఆరు నెలల లోపు సంస్థకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జైన్ ఇరిగేషన్ సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టేందుకు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ ప్రతాప్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సుధాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ మహబూబ్ బాషా, జైన్ ఇరిగేషన్ సంస్థ ప్రతినిధి మౌలాలిలతో కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం సాధిస్తూ పనులను వేగవంతం చేసి, మౌలిక సదుపాయాల కల్పనను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# నంద్యాలలో రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రారంభం

**-జనవరి 2 నుంచి 9 వరకు గ్రామసభల ద్వారా పంపిణీ : ఎన్.ఎం.డి ఫిరోజ్.**

**-నంద్యాల టిడిపి కార్యాలయంలో రైతులకు పాస్ పుస్తకాలు అందజేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు.**



**పల్లె వెలుగు గోస్పాడు.**

నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలంలో రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లో పాత పట్టాదారు పాస్ పుస్తకాల స్థానంలో ప్రభుత్వం నూతన పాస్ పుస్తకాలను మంజూరు చేసిందని, వాటి పంపిణీ ప్రక్రియ ప్రారంభమైందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందఠరేగా శుక్రవారం నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు ఆధ్వర్యంలో నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందఠరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ రైతుల సౌకర్యార్థం రీ-సర్వే ప్రక్రియ ముగిసిన గ్రామాల్లో పక్కాగా కొత్త పాస్ పుస్తకాలను రూపొందించడం జరిగిందని. ఈ రోజు జనవరి 2 నుంచి జనవరి 9 వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా రెవెన్యూ గ్రామ సభలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభల ద్వారా అర్హులైన ప్రతి రైతుకు పాస్ పుస్తకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు . రీ-సర్వే పూర్తయిన గ్రామాల రైతులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో రైతుల సమస్యల పరిష్కారానికి, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి తాము నిరంతరం క ృషి చేస్తున్నామని తెలిపారు ఈ సందఠరేగా నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుండి జనవరి 9వ తేదీ వరకు ఆయా గ్రామాల్లో ప్రత్యేకంగా రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించి, పారదర్శకంగా ఈ పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తాము అన్నారు. భూముల రీ-సర్వే ద్వారా రైతులకు తమ భూములపై పూర్తి స్థాయి హక్కులు, స్పష్టత లభిస్తాయని, ఇది భవిష్యత్తులో భూ వివాదాలు లేకుండా దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. రీ-సర్వే పూర్తయిన గ్రామాల్లోని రైతులందరూ ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని, తమ కొత్త పాస్ పుస్తకాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి గోస్పాడు మండల కన్వీనర్ తులసిశ్వర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్, గోస్పాడు ఎమ్మార్వో, అస్మద్దీన్ మరియు స్థానిక నాయకులు, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పాటుపడదాం



**మహానంది, పల్లె వెలుగు**

గ్రామాల అభివ ృద్ధికి పాటుపడదామని మండల ఉపాధ్యక్షురాలు కుంచపు లక్ష్మీ నరసమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మన ఊరు మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మన ఊరు అభివ ృద్ధి తమ బాధ్యత అని తెలిపారు.అనంతరం విద్యార్థులకు స్వీట్లు, పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామ సుబ్బయ్య,విఆర్ఓ అక్బర్, విద్యా కమిటీ కో ఆప్షన్ సభ్యుడు శ్రీనివాసులు,గ్రామ పెద్దలు వెంకట సుబ్బయ్య, మండల జనసేన పార్టీ నాయకులు కాకర్ల శివ, వడ్డే శ్రీను, మారెడ్డి వెంకటేశ్వర్లు, కాకర్ల రామక ృష?, చందు, మిద్దె నాగేషు, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
GST No.37ACDFM5465G1Z1
RNI-APTEL/2012/46499



# కుటుంబ సభ్యులతో కలసి మూల పెద్దమ్మనుదర్శించుకున్న గంగుల

రైతుల కన్నీరు రాష్ట్రానికి మంచిది కాదు గంగుల



దొర్నిపాడు జనవరి రెండు పల్లె వెలుగు న్యూస్

దొర్నిపాడు మండల పరిధి లోడబ్ల్యా గోవిందిన్నేగ్రామంలో కొలువుదీరినమూల పెద్దమ్మ తల్లినిమాజి. ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి .మాజీ ఎమ్మెల్యేగంగుల బీజేంద్ర నాథ్ రెడ్డి గంగుల సారిక రెడ్డి. దంపతులు శుక్రవారంఅమ్మ వారిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం మీడియా సమావేశంలో గంగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అమరావతిలో భూములు ఇచ్చిన రైతులు చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు దిక్కుతోచని స్థితిలో గుండె లాగి చనిపోతున్నారన్నారు, రైతులు కన్నీరు పెడితే రాష్ట్రానికి మంచిది కాదన్నారు,కూటమి ప్రభుత్వం,పి పి,యం,మోడలో మెడికల్ కాలేజీ లకుఅనుమతులు ఇచ్చి పేదప్రజలకువైద్య,విద్య నుఅందకుండాచేసినఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు,పి పి యమ్ మోడల్ మెడికల్ విధానానికి వ్యతిరేకంగా రాష్ట్రం లో ప్రజల నుండి కోటి 25లక్షల. సంతకాలు వై యస్ ఆర్ పార్టీ మాజీ ముఖ్య మంత్రి అద్వరం లో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలనుండి. సంతకాలు సేకరించి. రాష్ట్ర గవర్నర్ కుసంత కాల ద్వారా ప్రజా వ్యతిరేక నిర?యాన్ని అందజేశామన్నారు ఆవిధానం వైపే కూటమి ప్రభుత్వం మొగ్గు చూపడంఅంటేరాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయడం అన్నారు. పీపీఎం మోడల్. కాలేజ్ లకు ఒక్క టెండరు రాక పోవడం.కూటమి ప్రభుత్వ డోళ్ళ తనానికి నిదర్శనం అన్నారు,ఫీజ్. రియంబర్స్ మెంట్ పడక. విద్యార్థులతల్లి తండ్రులు కట్టలెక.చదువులు మానేస్తున్నారు అన్నారు,కానిఅభివ ృద్ధిని మాత్రం గ్రాఫిక్.చూపిస్తూఈ కూటమి ప్రభుత్వం మభ్య పెడుతుందన్నారు ఎస్సి. యస్ట్. బీసీ మైనార్టీ లకు 50.సం. వయస్సుకు పెన్షన్ మహిళలకు.1500 రూపాయలు యువత కు. నిరుద్యోగ భ ృతి అని మాయమాటలుచెప్పి ఓట్లు వేయించుకొని. వారిని మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు, డబ్ల్యా గోవిందిన్నే గ్రామాన్ని గత వైసీపీ ప్రభుత్వం లో అభివ ృద్ధి చేశామన్నారు, ఈ. కార్యక్రమం లో వైసీపీ నాయకులు. యమ్ పి పి. అమర్నాధ్ రెడ్డి, కర్నాటి క ృష? రెడ్డి భూమా చెంచి రెడ్డి , యమ్ జాకిర్. కరీముల్లా.రఫీ.నసిరోద్దిగారిబాష పుల్లారెడ్డి.విషు? వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక

నంద్యాల జిల్లా గడివేముల మండలం మంచాలకట్ట గ్రామంలో రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ తహసిల్దార్ వెంకటరమణ ఆధ్వర్యంలో 353 పట్టాదారు పాసు పుస్తకాలకు గాను ఈరోజు 60 పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించటంతో పాటు రాజముద్రతో అందించే పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులకు భరోసా కలిగిస్తాయన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. జనవరి 2తేదీ నుంచి 9వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు గ్రామ సచివాలయాలలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూరీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, భవిష్యత్ లో రైతులు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా పొందేందుకు ఈ పాస్ పుస్తకాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా జనసేన సమన్వయకర్త జన్మదిన వేడుకలు





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాలలో ఘనంగా జనసేన సమన్వయకర్త పిడతల సుధాకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక పట్టణంలోని పలు కాలనీలలో ఉన్న జనసేన కార్యకర్తల సమక్షంలో పిడతల సుధాకర్ కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జనసేన కార్యకర్తలు, పిడతల సుధాకర్ అభిమానులు మాట్లాడుతూ పార్టీ కోసం , పార్టీ కార్యకర్తల కోసం ఎన్నో సమస్యలను, ఒడిదుడుకులను ఎదురుకొని గత కొన్నాళ్లుగా జనసేన పార్టీని బలపరుస్తూ పార్టీ కోసం పని చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ లక్ష్యమే పిడతల సుధాకర్ లక్షమని జనసేన కార్యకర్తలు, ఆయన అభిమానులు కొనియాడారు. పిడతల సుధాకర్ మాట్లాడుతూ తన జన్మదిన వేడుకలను ఘనంగా జరిపిన ప్రతి జన సైనికునికి క ృతజ్ఞతలు తెలిపారు.ప్రతి జనసేన కార్యకర్తకు, వీర మహిళలకు ఏ ఆపద వచ్చిన ఎల్లవేళలా తాను తోడుంటాడని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని, ఆంధ్రప్రదేశ్ను సంక్షేమంతో పాటు, అభివ ృద్ధి బాట వైపు తీసుకెళ్లే ఘనత కేవలం ఒక కూటమి ప్రభుత్వానికి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామ నాయకులు,పట్టణ కాలనీలకు చెందిన జనసేన నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి ,నందిగళ్ళ సందీప్,సురేష్ చౌదరి, సింహాసనం నగేష్,సాయి జయంత్,సంపత్, గిరి ,శంకర్,నాగార్జున,మహానంది మండల జనసేన నాయకులు మురళి, చందు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ గ్రామ సభల్లో రాజముద్రతో కూడిన 94 వేల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ









-జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో జనవరి 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు 141 గ్రామాల్లో నిర్వహించనున్న రెవెన్యూ గ్రామ సభలలో రైతులకు పాత భూ హక్కు పత్రాల స్థానంలో రాజముద్రతో కూడిన 94 వేల 90 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.శుక్రవారం కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలో రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత పంపిణీ చేశారు..ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో పంపిణీ చేసిన భూ హక్కు పత్రాలను వెనక్కు ఇచ్చి కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను తీసుకోవాలని కలెక్టర్ ప్రజలకు తెలిపారు. కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలలో యజమాని పేరు, మొబైల్ నెంబర్, ఆధార్ నెంబర్, సామాజిక హెూదా, ఫోటో తదితర వివరాలు అన్ని ఉంటాయన్నారు.. క్యూఆర్ కోడ్ కూడా ఉంటుందని క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే సంబంధిత పొలం వివరాలు అని వస్తాయన్నారు.. భూ సంబంధిత వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు... రైతులు ప్రక ృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని కలెక్టర్ రైతులను కోరారు.. యూరియా, పురుగు మందులు, ఎరువులు ఎక్కువగా వాడడం ద్వారా ఆరోగ్యం మీద ఎక్కువ ప్రభావం చూపిస్తాయని కలెక్టర్ తెలిపారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు.. నూతన పట్టాదారు పాస్ పుస్తకాల ద్వారా రైతులకు భూ హక్కులు లభించడంతో పాటు, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటాయన్నారు .. ప్రజలు సంపాదించుకున్న ఆస్తులలో ఏ నాయకుని ఫోటో లేకుండా రాజముద్ర ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు... ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రీ సర్వే సమస్యలు ఉన్నవాటిని సరిచేసే విధంగా మరల రీ సర్వే చేయడం జరిగిందన్నారు .. అందులో భాగంగానే కల్లూరు మండలంలోని 5 గ్రామాలలో పూర్తయిన రీ సర్వే గ్రామాల్లో నూతన పాస్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.. జిల్లా అంతట 3 వేల 216 పాస్ పుస్తకాలను, తడకనపల్లె గ్రామంలో 1138 నూతన పాస్ పుస్తకాలను జనవరి 2 నుండి 9 వ తేది వరకు పంపిణీ చేస్తున్నామన్నారు.. ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నిధులను జమ చేయడం జరిగిందన్నారు.. మహిళలకు స్త్రీ శక్తి పథకం కింద రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లిన ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారన్నారు.. అదే విధంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో భాగంగా అని రకాల పెన్షన్లను కూడా పెంచడం జరిగిందన్నారు.. మెగా డీఎస్సీ కింద టీచర్ల పోస్టులను కూడా భర్తీ చేయడం జరిగిందన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లను, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంత మంది విద్యార్థులు పాఠశాలకు వెళ్తే, అంత మందికీ నిధులను జమ చేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.. గతంలో దేశంలో పంచాయతీ రాజ్ శాఖ 25 వ స్థానంలో ఉండేదని, ప్రస్తుతం నెంబర్ 1 స్థానంలో ఉందన్నారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దేశంలో మూడో స్థానానికి తీసుకుని వచ్చారన్నారు... తడకనపల్లెలో ఉన్న చెరువును నీటితో నింపి రైతులకు మేలు చేయడం జరిగిందన్నారు.. ప్రతి నియోజకవర్గంలో పశువుల వసతి గ ృహం ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే రైతులకు రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను అందచేశారు..అలాగే పొదుపు గ్రూప్ లకు స్త్రీ నిధి కింద మంజూరు అయిన రుణ పత్రాలను పొదుపు గ్రూప్ సభ్యులకు అందచేశారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కల్లూరు తహసిల్దార్ ఆంజనేయులు, సగర కార్పొరేషన్ డైరెక్టర్ రామ గిడ్డయ్య, తడకనపల్లె సర్పంచ్ సహేరాబీ, కల్లూరు మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎస్.జుబేదాబీ, తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా నిలిచిన డాక్టర్ ఆదిమూలపు సతీష్

గూడూరు పల్లెవెలుగు జనవరి 2

గూడూరు మండలం పరిధిలోని వై. ఖానాపురం గ్రామానికి చెందిన శ్రీనివాసులు, బడే సాహెబ్, నడిపి రంగన్న ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం వారిని తక్షణమే కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ అత్యవసర చికిత్స అందిస్తున్నారు. బాధితుల పరిస్థితిని తెలుసుకున్న డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఆసుపత్రికి చేరుకుని, ముఖ్యంగా బడే సాహెబ్‌కు తక్షణ ఆపరేషన్ అవసరమని వైద్యులు సూచించడంతో, స్వయంగా దగ్గరుండి వైద్యులతో మాట్లాడి ఆపరేషన్ విజయవంతంగా జరిగేలా సహకరించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు అందేలా చర్యలు తీసుకున్నారు.





పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శనివారం 03-01-2026

# సహకార సంఘాల పాలకవర్గం రద్దు





**-సహకార ఎన్నికలు లేనట్లేనా?**
**-పదవుల కోసం ఆశావాహుల ఎదురుచూపు**
**-నామినేటెడ్ పదవుల పందెరం**
**-నామినేటెడ్ పదవులకే ప్రభుత్వం మొగ్గు చూపు**

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 02 (పల్లె వెలుగు):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం గత సంవత్సరం డిసెంబర్ లో రాష్ట్రంలోని 9 జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డిసిసిబి లతోపాటు రాష్ట్రంలోని 904 ప్రాథమిక సహకార సంఘాల పిఏసిఎస్ సొసైటీల పాలక వర్గాన్ని రద్దు చేసింది రద్దు చేసింది. పాలకవర్గం రద్దుతో జిల్లా కలెక్టర్లకు బాధ్యతలను అప్పజెప్పింది 2020 గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన సహకార సంఘాల ఎన్నికలు ఆ తర్వాత 2023 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించలేక పాలకవర్గం పదవి కాలనీ రెండుసార్లు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2024 ఫిబ్రవరి 15తో సహకార సంఘాల పాలకవర్గం కాలం ముగిసిన నేపథ్యంలో ప్రభుత్వం ఆరు నెలలు పొడిగించింది ఆ తర్వాత ఆ ఏడది ఆగస్టు 14తో గడువు ముగియడంతో మరోసారి సహకార సంఘాల పాలకవర్గం పదవి కాలని కాంగ్రెస్ ప్రభుత్వం పెంచుతూ ఉత్తరాలు జారీ చేసింది. కానీ ప్రభుత్వం అటహాసంగా డిసెంబర్ 19న రాష్ట్రంలోని సహకార సంఘాల పాలకవర్గాన్ని రద్దు చేస్తూ సంచల నిర?యం తీసుకున్నది. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నియమించిన పాలకవర్గాలు పొడిగింపుతో పదవిలో కొనసాగుతున్నారని భావించిన ప్రభుత్వం ఆ పార్టీలోని జిల్లా డిసిసిబి అధ్యక్షులు పిఏసిఎస్ సహకార సంఘాల సొసైటీ చైర్మన్ ల తో పాటు డైరెక్టర్లను తొలగిస్తూ నిర?యం తీసుకున్నది. రాష్ట్రంలో గత సంవత్సరం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు పూర్తి చేసుకున్న ఈ ప్రభుత్వం త్వరలోనే మున్సిపాలిటీ లేదా ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించడానికి సలహాలు చేస్తున్న సందరరేగా కాలం చెల్లిన సహకార సంఘాల పాలకవర్గాన్ని రద్దు చేయడం పట్ల రాష్ట్రంలో సహకార సంఘాలకు ఎన్నికలు ఉంటాయా !! లేదా అన్న అనుమానం అధికార కాంగ్రెస్ పార్టీలో ఇతర పార్టీలలో అయోమయం నెలకొన్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందుచూపుతో ఒక్క అడుగు ముందుకు వేసినట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నాయకులకు నామినేటెడ్ పదవులు పార్టీ చేసి అవకాశాలు కల్పిస్తామని ఎవరు కూడా అధైర్య పడవద్దని పార్టీ కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ దిశగా అడుగులు ముందుకేస్తున్నట్లు తెలుస్తుంది. అందులో భాగంగానే రాష్ట్రంలోని సహకార సంఘాల పాలకవర్గాన్ని రద్దుచేస్తూ ఎన్నికలు నిర్వహించకుండా 9 జిల్లాల్లోని డిసిసిబి అధ్యక్షులతో పాటు జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్త జిల్లాలో ఏర్పాటు జరగడం వల్ల రాష్ట్రంలోని 33 జిల్లాలలో కొత్తగా డిసిసిబి జిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ పదవులను కాంగ్రెస్ పార్టీ లోని నాయకులకు నామినేటెడ్ పదవుల ద్వారా భర్తీ చేయడానికి ప్రభుత్వం శరవేగంగా అడుగులు ముందుకు వేస్తున్నట్లు తెలుస్తుంది. దీనివల్ల కాంగ్రెస్ పార్టీలో పదవుల కోసం ఆశపడుతున్న ఆశావాహులకు నిరాశ లేకుండా నిరుత్సాహం లేకుండా సంతోషం కలిగించే విధంగా కొత్త జిల్లాల ఏర్పాటు ప్రకారం జిల్లా డిసిసిబి చైర్మన్ పదవులను భర్తీ చేస్తున్నట్టు తెలుస్తుంది. అంతేకాక కొత్త డిసిసిబి లతో పాటు కొత్త మండలాల ఏర్పాటుతో రాష్ట్రంలో నూతనంగా కొత్తగా పిఏసిఎస్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను నెలకొల్పి కొత్త పిఏసిఎస్ సొసైటీలతో పాటు గతంలో ఉన్న రాష్ట్ర వ్యాప్తంగా 904 పిఏసిఎస్ సొసైటీల అధ్యక్షుల నియామకం కూడా నామినేటెడ్ పదవుల ద్వారా భర్తీ చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకపక్క డిసిసిబి చైర్మన్ పదవులతో పాటు మరోపక్క ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షులు తోపాటు సొసైటీలో డైరెక్టర్లను కూడా నామినేటెడ్ పదవులతోనే భర్తీ చేస్తూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పూర్తిస్థాయిలో పునర్వ్యవస్థీకరణ చేస్తున్నట్లు తెలుస్తుంది. సహకార సంఘాల పునర్వ్యవస్థీకరణ భాగంలోని భాగంగా ఇటీవల పాలకవర్గాన్ని రద్దు చేసినట్లు ఆ ప్రభుత్వం ప్రకటించింది. కానీ వాస్తవానికి రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎన్నికలు నిర్వహించే పరిస్థితి కనిపించడం లేదు కేవలం నామినేటెడ్ పోస్టుల ద్వారా అధికార పార్టీ కాంగ్రెస్ నిరుత్సాహంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కు పదవులు ఇచ్చి సంతోష పెట్టాలని గ్రామస్థాయిలో పార్టీని పటిష్టం చేయటం కోసం ఈ నిర?యం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇటీవల గ్రామ సర్పంచులుగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ పదవులు పొందడం మరోపక్క త్వరలోనే మున్సిపాలిటీలో జరిగే ఎన్నికల వల్ల కౌన్సిలర్లు మున్సిపల్ చైర్మన్ పదవుల కోసం ఆ పార్టీలో కుర్చీ కోసం పాటా పోటీగా పోటీ పడుతున్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు ఆ తర్వాత ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో పదవులు వస్తాయని కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది సంవత్సరాల తరబడి ఆశావాహులు ఎదురుచూస్తున్న సందరరేగా ప్రభుత్వం మున్సిపాలిటీ ఎన్నికలతో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించడానికి పూనుకున్నది ఈ ఎన్నికల తర్వాత ప్రాథమిక సహకార సంఘం పాలకవర్గానికి ఎన్నికలు లేకుండా నామినేటెడ్ పదవులతో పోస్టులు భర్తీ చేసి పార్టీ నాయకులకు కార్యకర్తలకు పదవులు ఇవ్వడానికి ప్రభుత్వం క ృత నిశ్చయంతో ఉన్నట్టు తెలుస్తుంది. ఇప్పటికే వివిధ నియోజకవర్గాలలో అధికార కాంగ్రెస్ పార్టీలో పదవులు లేక దిక్కు లేక దిగులు చెందుతున్న నాయకత్వానికి త్వరలో శుభవార్త ప్రభుత్వం చెప్పబోతుందని చెప్పకనే చెప్పక తప్పదు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కాలం పూర్తయిన నేపథ్యంలో వెంటనే పార్టీలో పని చేసిన నాయకులకు కార్యకర్తలకు పదవులు ఇవ్వకుంటే రాబోయే ఎన్నికల్లో గడ్డికాలం ఎదుర్కోవాల్సి వస్తుందని భావించిన కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా ఎన్నికల నిర్వహించి పార్టీలో నూతనోత్తేజాన్ని నింపడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది.





# నేడే రితీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు -భారీ ఏర్పాట్లు చేసిన కాశినాయన మండల టీడీపీ నాయకులు

**పోరుమామిళ్ల, జనవరి 02( పల్లె వెలుగు)**



బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ రెడ్డి 42 వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పోరుమామిళ్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు కాశినాయన మండల తెలుగు తమ్ముళ్లు తెలిపారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా భవిష్యత్తులో నిలిచిపోయేలా మొట్ట మొదటి సారిగా భారీఎత్తున రితీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు పోరుమామిళ్ల పట్టణంలో నిర్వహిస్తున్నామని అన్నారు. రితీష్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతూ పట్టణమంతా వందల్లో ఫ్లెక్సీలు వెలిశాయి, పోరుమామిళ్ల పట్టణం పసుపుమయమై పోయింది. నిర్వహణలో భాగంగా తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంతో ఉరకలేస్తున్నారు. నేడు పుట్టినరోజు వేడుకల సందర్భంగా వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు, 101 టెంకాయలు కొట్టడంతో పాటు రక్తదానశిబిరాలు, 35 కేజీల కేక్ కటింగ్, పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నుల పంపిణీ, మధ్యాహ్నం పుట్టినరోజు వేడుకలకు వచ్చిన వేలాది మందికి భోజనం వసతులు ఏర్పాట్లు చేసినట్లు కాశినాయన మండల తెలుగు తమ్ముళ్లు తెలిపారు. బద్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున హాజరై రితీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు విజయవంతం చేయాలని తెలుగు తమ్ముళ్లు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గురివిరెడ్డి, రాజా రెడ్డి, సుధాకర్ రెడ్డి, పంగా రవీంద్రారెడ్డి, రోహిత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో కె.జి.బి.వి ఏపీ మోడల్ గర్ల్స్ హాస్టళ్లలో నాన్-టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లాలోని కె జి బి వి పాఠశాలలు (టైప్-3) మరియు ఏపీ మోడల్ లేడీస్ హాస్టల్ లలో ఖాళీగా ఉన్న నాన్-టీచింగ్ పోస్టుల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎ.పి. సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్, నిత్యానంద రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, అకౌంటెంట్, ఎం ఎన్ ఎం, హెడ్ కుక్, అసిస్టెంట్ కుక్ డే వాచ్‌మాన్ / నైట్ వాచ్‌మాన్, అటెండర్,స్వీపర్ స్కావెంజర్, వార్డెన్, పార్ట్ టైం టీచర్, చౌకిదార్ పోస్టులకు సంబంధించిన ఖాళీల వివరాలు, అర్హతలు, దరఖాస్తు నమూనా మరియు మార్గదర్శకాలు వెబ్‌సైట్‌లో పొందుపరచడమైనది. అర్హులైన అభ్యర్థులు 03.01.2026 నుండి 11.01.2026 వరకు సాయంత్రం 5.00 గంటల లోపు తమ దరఖాస్తులను జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్ష కార్యాలయం, నంద్యాల లో సమర్పించవలసిందిగా తెలియజేశారు.

# తెదేపా నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవి స్వామి అనారోగ్యం కారణంగా నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శుక్రవారం ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షలు వెలుబుచ్చారు.?

# ఏపీ రీ సర్వే పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోట్ల :





**పల్లె వెలుగు బేతంచెర్ల (జనవరి 2)**

నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం పరిధిలోని గోర్లగుట్ట అంబాపురం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు భూ పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం మండల తహసిల్దార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు జయ సూర్య ప్రకాశ్ రెడ్డి గారి హాజరై పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది . ఎమ్మెల్యే గారు గ్రామంలో ఉన్న సమస్యలను ప్రజల నుండి అర్జీల ద్వారా స్వీకరించారు, రైతు సంఘం మండల కార్యదర్శి రామ మోహన్ గ్రామంలోని సమస్యలు త్రాగునీటి కి సంబంధించి వీధుల వెంట పైపులైన్లు పగిలిపోయాయని, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని వాపోయారు. ఎస్సీ కాలనీలో మరుగుదొడ్లు వేల రూపాయలు ఖర్చుపెట్టి కట్టించి నిరుపయోగంగా ఉన్నాయని. అదేవిధంగా గ్రామంలో రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక దళారుల చేతిలొ మోసపోయి 6800రూపాయలు కు కందులు అమ్ముకోవాల్సి వస్తుందని త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రకటించిన 8000వేల రూపాయలకు కందులు కొనుగోలు చేయాలని తెలియజేశారు. వీధిలైట్లు బిగించాలని,గ్రామంలో గోకులం షెడ్లకి బిల్లులు పడలేదని రైతులు అప్పులు చేసి షెడ్లు నిర్మించుకున్నారని,త్వరలో బిల్లులు పడేటట్లు చూడాలని ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకెళ్లారు, అదేవిధంగా రీ సర్వే తర్వాత భూ సమస్యలు చాలా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు, ఎమ్మెల్యే గారు స్పందించి ఈ సమస్యలపై అధికారులతో మాట్లాడి సమస్యల ను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు గ్రామ సర్పంచ్ గ్రామ టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

91 95500 52127: గ్రామ సమస్యలపై అధికారులను హెచ్చరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల:

# కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకుడు కాకర్ల రమేష్ చౌదరి

**ఆళ్లగడ్డప్రతినిధి జనవరి 2 పల్లె వెలుగు**



కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకుడు న్యాయవాది కాకర్ల రమేష్ చౌదరి శుక్రవారం నాడు కర్నూల్ డీఐజీ కార్యాలయంలో ఆయనను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



# రైతులకు రాజముద్ర ఉన్న కొత్త పట్టాదార్ పాసుపుస్తకాలు

**-టిడిపి కన్వీనర్ కాశీం వలి రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ,**



నందవరం పల్లె వెలుగు జనవరి 2

నందవరంలో మాచాపురం గ్రామంలో రెవెన్యూ ఆధ్వర్యంలో రీ సర్వే డిటి మహేష్ మరియు మండల కన్వీనర్ కాసింవాలి మాట్లాడుతూ బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు తమ సొంత భూముల పట్టాదారు పాస్ పుస్తకాల పై జగన్ ఫోటో వద్దన్న రైతుల కోరిక మేరకు, ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. గతంలో పట్టాదారు పాసుపుస్తకం పైనే కాకుండా, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ రూ.700 కోట్ల ప్రజా ధనంతో తన ఫోటో వేసుకున్న సంగతి తెలిసిందే పాసుపుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాత పుస్తకాల స్థానంలో రాజముద్రతో కూడి న పట్టాదార్ పాసుపుస్తకాలను ఇవ్వనున్నట్లు 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రకటించారు. ఈ మేరకు గత ప్రభుత్వం చేసిన తప్పిదాన్ని సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రీసర్వే జరిగిన 10 గ్రామాలు రి సర్వే అందులో కొత్త పాస్ పుస్తకాలు 5602 పాత పుస్తకాలను తొలగించి కొత్త పాస్ పుస్తకాలు 5602 రైతులకు అందించడం జరుగుతుందని తెలియజేశారు సూపర్ సిక్స్ పథకాలు అన్నదాత సుఖీభవ తల్లికి వందనం ఎన్టీఆర్ పింఛన్లు స్త్రీలకు శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో యువ నాయకులు బడేసాబ్ వలి పేట టిడిపి గ్రామ అధ్యక్షుడు సామెల్ మాచపురం టిడిపి అధ్యక్షులు రంజాన్ మాజీ అధ్యక్షుడు వెంకట్రాముడు మా భాష మరియు గ్రామ టిడిపి నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు రూ.5 కోట్లతో



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 2

ఎమ్మిగనూరు మాలపల్లి కోసిగి రహదారి అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. దాదాపు 30 ఏళ్ల క్రితం ఈ రహదారిని దివంగత నేత బీవీ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఇప్పుడు వారి తనయులు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ రహదారి పూర్తయితే రైతులకు పంటల రవాణా మరింత సులభమవడంతో పాటు, వ్యాపారులు, మార్కెట్ యార్డు కార్యకలాపాలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.ఈ కార్యక్రమంలో ఆర్‌బి శాఖ అధికారులు, మునిసిపల్ కమిషనర్, కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, పట్టణ మరియు మండల నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కమిషన్ల కక్కుర్తి పడి గ్రామాభివృద్ధికి మోసం చేస్తున్న తెలుగుదేశం నాయకులు ఎంపీపీ ఆర్థర్ సైమన్. మండల వైసీపీ

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్న సందర్భంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, నేడు అధికారంలో ఉన్న టీడీపీ నాయకులు కేవలం మండలంలో వైసీపీ మెజారిటీ నాయకులు ఉన్నారన్న కక్షతో మండల స్థాయి అధికారులను బెదిరిస్తూ మండల అభివృద్ధి పనులను చేపట్టకుండా అడ్డుకుంటున్నారని, గోస్పాడు మండలం మంత్రి అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని ఎంపీపీ ఆర్థర్ సైమన్ ఆరోపించారు. గోస్పాడు మండల నాయకులపై మాజీ ఎమ్మెల్యేపై అనవసర వ్యాఖ్యలు చేస్తూ అసత్యపు ఆరోపణలు చేయడం టీడీపీ నాయకులకు సరికాదని, ఈ నాయకులు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవుపలికారు. వైసీపీ అధికారంలో ఉన్న కాలంలో మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామని, నేడు కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం నాయకులకు కప్పం కట్టాల్సిందేనని లేదంటే అభివృద్ధి కి అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం నంద్యాలలోని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గృహంలో మీడియా సమావేశం నిర్వహించి వైసీపీ నేతలపై టీడీపీ నాయకులు చేసిన ఆరోపణలకు ధీటుగా సమాధానం ఇచ్చారు. గోస్పాడు ఎంపీపీ, వైసీపీ నేతలు, సర్పంచ్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను విస్మరిస్తు మండల పరిషత్, గ్రామపంచాయితీ తీర్మాణాలు పక్కన పెట్టి కూటమి ప్రభుత్వంలో తమ ఇష్టారీతిగా గ్రామాల్లో పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారని, ప్రజాప్రతినిధులను అవమానిస్తున్నారని విమర్శించారు. ఖరీఫ్ సీజన్లో మండలంలో సంబంధిత అధికారులు యూరియాను పంపిణీ చేయాల్సి ఉండగా టీడీపీ నాయకులు పంపిణీ చేయడం జరిగిందని, ఈ విషయంపై వైసీపీ ప్రశ్నించడం జరిగిందని తెలిపారు. దమ్ముంటే మండలంలో ఏ గ్రామానికి ఎంత యూరియా స్టాక్ వచ్చింతో ఎంత



మందికి ఆధార్ కార్డు ఆధారంగా పంపిణీ చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. జెడ్పీ నిధులు మంజూరు అయితే వాటికి సంబంధించి అభివృద్ధి పనులకు మండల అధికారులు ఎందుకు ఎస్టిమేషన్స్ వేయలేదో చెప్పాలని ఇటీవల నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, సర్పంచ్ లు ప్రశ్నించడం జరిగింది. ఈ విషయంపై టిడిపి నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. రైతులకు పార్టీలు, కులాలు, మతాలు లేవని ఆటువంటి రైతన్నలకు అవసరమైన యూరియాను పంపిణీ ప్రక్రియలో టీడీపీ పార్టీనేతలు ప్రక్కదారిమల్లించారని ఆరోపించారు. ప్రజలచేత ఎన్నుకొనబడిన ప్రజాప్రతినిధులమైన తమ హక్కులు హరించడం వల్లే తాము కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని వారు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి రాజు, ఎంపీటీసీ దేవరశెట్టి సుబ్రమణ్యం, చెన్న కృషా? రెడ్డి, ఇజయ్య, నరసింహా రెడ్డి, రాజా రెడ్డి, శంకర్ రెడ్డి, నారాయణ, జనార్ధన్ రెడ్డి, భక్తవత్సల రెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# స్వఛతేలో నగరానికి అగ్రస్థానమే లక్ష్యం



స్వఛ్ఛ నగర సాధనకు ప్రజల సహకారం అవసరం
నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్
'స్వఛ్ఛ సర్వేక్షన్' మార్గదర్శకాల అమలుపై సమీక్ష



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కర్నూలు నగరాన్ని స్వఛతేలో జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పారిశుద్ధ్య విభాగ సిబ్బందికి సూచించారు. శుక్రవారం కమిషనర్ నివాస కార్యాలయంలో 'స్వఛ్ఛ సర్వేక్షన్' మార్గదర్శకాల అమలు, కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష సమావేశం కమిషనర్ నిర్వహించారు.నగర స్వఛతేను మరింత మెరుగుపరిచే దిశగా అధికారులు, సిబ్బంది మరింత చురుగ్గా పనిచేయాలని కమిషనర్ సూచించారు. స్వఛ్ఛ సర్వేక్షన్ తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాలు, విధివిధానాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ప్రతి వార్డులో ప్రజలను చైతన్యపరిచే ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని ఆదేశించారు. వాల్ పెయింటింగ్స్, మైక్ అనౌన్స్మెంట్లు, వార్డుల మధ్య స్వచ్ఛత పోటీల ద్వారా ప్రజల్లో స్వఛతేపై మరింత అవగాహన పెంచాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వఛ్ఛ నగర సాధన అనేది కేవలం నగరపాలక బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామిగా మారినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. ఇంటి నుంచే చెత్తను వేరు చేయడం, ప్రజా ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం వంటి చిన్న చర్యలే పెద్ద మార్పుకు దారితీస్తాయన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయంగా పనిచేస్తూ కర్నూలును ఆదర్శ స్వఛ్ఛ నగరంగా నిలబెడదామని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. కృష?, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగప్రసాద్, డిఈఈ పవణ్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ శ్రీనివాసులు, సూపరింటెండెంట్లు నాగరాజు, మంజూర్ బాష, స్వఛ్ఛ సర్వేక్షన్ కోఆర్డినేటర్లు శ్రీనివాస్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతున్న రహదారి

**-అంబేద్కర్ సర్కిల్-కమ్మవారిపల్లి రోడ్డు దుస్థితిపై అధికారులకు వినతి**

పోరుమామిళ్ల, జనవరి 2 ( పల్లె వెలుగు )





పోరుమామిళ్ల మండల పరిధిలోని బద్వేల్ రోడ్డులో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ నుంచి కమ్మవారిపల్లి వరకు ఉన్న రహదారి అత్యంత అధ్వాన పరిస్థితిలో ఉందని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.గత నాలుగు సంవత్సరాలుగా ఈ రహదారిని పట్టించుకునే నాథుడే లేకుండా గుంతలమయంగా మారిందని, రోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు నిత్యం ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పటికీ సమస్యను పట్టించుకోకపోవడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రోడ్డును పరిశీలించి, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి రోడ్డును బాగుచేయాలని కోరారు.ఈ సమస్యపై సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు. రోజూ వాహనదారులు కిందపడుతూ గాయాలు పాలవుతున్నా పట్టించుకునే పరిస్థితి లేదని, ఇకనైనా కాలయాపన చేయకుండా రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావుతో పాటు జిల్లా కన్వీనర్ డాక్టర్ బి. సుజిత్ కుమార్, ఏ. భాస్కర్ రెడ్డి, కానుక సురేష్ పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1
శనివారం 03-01-2026

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల సంతృప్తి స్థాయిని పెంచండి






## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో సానుకూల అభిప్రాయం (పబ్లిక్ పర్ పబ్లిక్ పర్సెప్షన్) ఈ నెలలో 80 శాతానికి పైగా ఉండేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఏపీ సచివాలయంలోని సీఎస్ కానారేన్స్ హాల్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రజా సానుకూల అవగాహన పెంపు, పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ, రైల్వే లెవల్ క్రాసింగ్స్ సమస్యలు, ఏజెంట్ స్పేస్‌కు సంబంధించిన డాక్యుమెంట్ అప్లోడ్స్ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ వీడియో కానారేన్స్‌లో నంద్యాల కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్‌తో పాటు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పూర్తిస్థాయిలో చేరేలా చేసి, ప్రజల సంతృప్తి స్థాయిని మరింత పెంచడం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ నెలలో ప్రజల సంతృప్తి 80 శాతానికి పైగా నమోదయ్యేలా క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన చర్యలు చేపడతామని తెలిపారు. పబ్లిక్ పర్సెప్షన్ మెరుగుపర్చే చర్యల్లో భాగంగా, బేతంచర్ల మండలంలోని మద్దిలేటి స్వామి దేవస్థానాలకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించి, సౌకర్యవంతమైన దైవ దర్శనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదే విధంగా ప్రసాద నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా భక్తుల ప్రమాణాలకు అనుగుణంగా అందించేలా చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే ఎఫ్ - లైన్ పిటిషన్ల పరిష్కారంలో డిజిటల్ అసిస్టెంట్లకు మరింత అవగాహన కల్పించి, ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూచించిన మార్గదర్శకాలను జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులు కట్టుబడి అమలు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా, వేగవంతంగా ప్రజలకు అందించడంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.

# నేడు కోడుమూరు కి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు రాక





బెళగల్ పల్లెవెలుగు జనవరి 2

పట్టాదారు పాసు పుస్తకాల మంజూరు కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాల మంజూరు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మండల టిడిపి నాయకులు మరియు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తుందని రీ సర్వే జరిగిన గ్రామాల్లో పట్టాదారు పుస్తకాలు రైతులకు ఇస్తారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు జారీ చేసిన పట్టాదారు పాసు పుస్తకాలపై పాలకుల ఫోటోలు ముద్రించి రాజకీయ స్వార్థానికి వినియోగించారని, రైతుల హక్కులను కూడా ప్రచార సాధనంగా మార్చారని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, రైతుల భూమి హక్కులకు గౌరవం కల్పించాలనే ఉద్దేశంతో రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేస్తోందని తెలిపారు. ప్రభుత్వ పత్రాలపై వ్యక్తుల ఫోటోలు కాకుండా, ప్రభుత్వ అధికారిక ముద్ర ఉండాలనే సదుద్దేశంతో ఈ మార్పు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. భవిష్యత్తులో రైతులకు ఎలాంటి భూ సమస్యలు తలెత్తకుండా, పూర్తి స్థాయి భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పాస పుస్తకాలను తీసుకున్న రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు తమ గ్రామానికి ఎన్నో సంవత్సరాల లేని రోడ్డును ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రోడ్డు వేశారని గ్రామ ప్రజలు మహిళలు ఎమ్మెల్యే డి. విష్ణువర్ధన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. అలాగే గ్రామంలోని సిసి రోడ్లను కాలువల సమస్యల గురించి ఎమ్మెల్యే వివరించగా అది కూడా కచ్చితంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో గ్రామ సర్పంచ్, మండల టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు, రైతులు, సంబంధిత అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారికి వైభవంగా శుక్రవారం పూజ.

కూరపాటి జయకృష కిషోర్ సతీమణి శశికళ కుటుంబ సభ్యులు.

పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్ బీ





నంద్యాల జిల్లా చాగలమర్రి గ్రామంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో వైభవంగా శుక్రవారం సందరరేగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి పుల్లేటికుర్తి రాధాకృష? ఆధ్వర్యములో అమ్మవారికి ప్రత్యేక హారతులు ఇచ్చారు. ఉభయదారులు కూరపాటి కమలమ్మ కుమారుడు జయకృష? కిషోర్ సతీమణి శశికళ కుమారులు జయదేవేశ్ , సాయి రూపేష్ కుటుంబసభ్యులు అమ్మవారి రథాన్ని లాగారు. పూజ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు మదళ్ళపల్లె లక్ష్మీనారాయణ , ధర్మకర్త వంకధార లక్ష్మణబాబు , ప్రధాన కార్యదర్శి కూరపాటి రామకృష? వరప్రసాద్ , కమిటీ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి-స్పందించిన తెలంగాణ కాంగ్రెస్ నాయకురాలు

హిందువు సజీవ దహనం దారుణమన్న ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు




పల్లె వెలుగు

అక్కడ జరిగిన హత్య దక్షిణాసియాను సిగ్గుపడేలా చేసిందని ఘాటు వ్యాఖ్య. బంగ్లాదేశ్‌లో జరిగిన హత్యను సాధారణ ఘటనగా కొట్టి పారేయలేమన్న కాంగ్రెస్ నాయకురాలు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులపై తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బోయలపల్లి రేఖ తీవ్రంగా స్పందించారు. వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని, అక్కడ ఓ హిందువును సజీవ దహనం చేయడం దారుణమని అన్నారు. విద్వేష రాజకీయాల దుష్పరిణామం కారణంగా హత్య జరిగిందని, ఇది దక్షిణాసియాను సిగ్గుపడేలా చేసిందని ఘాటుగా వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్‌లో గత డిసెంబర్ నెలలో మైమెన్‌సింగ్ జిల్లాలోని ఒక ఫ్యాక్టరీలో దీపూ చంద్ర దాస్‌పై మూక దాడి చేసి చంపేసింది. ఆ తర్వాత కళిమొహర్ యూనియన్‌లోని హెుసైన్‌డంగా ప్రాంతంలో 29 ఏళ్ల అమృత్ మండల్‌పై దాడి చేసి హతమార్చారు. రెండు రోజుల క్రితం షరియత్‌పూర్ జిల్లాలో 50 ఏళ్ల ఖోకోన్ దాస్‌పై దాడి చేసి, అనంతరం నిప్పంటించి హత్య చేసేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలపై బోయలపల్లి రేఖ స్పందించారు. అక్కడి హిందువులు మమ్మల్నే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రశ్నించడం బంగ్లాదేశ్‌లో క్షీణించిన మానవతా విలువలకు అద్దం పడుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌లో జరిగిన హత్యను ఒక సాధారణ ఘటనగా కొట్టిపారేయలేమని అన్నారు. దక్షిణాసియాలో పెరుగుతున్న మతాధిపత్యం, మెజారిటీ రాజకీయాల ఫలితంగానే ఈ హత్య జరిగిందని చూడాలని అన్నారు. మన దేశంలోనూ ఆరెస్సెస్ సిద్ధాంతాల ఆధారంగా సాగుతున్న మోదీ పాలన విద్వేషాన్ని సాధారణ రాజకీయ ఆయుధంగా మార్చుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. మన దేశంలో మైనారిటీలపై దాడులకు పురిగొల్పే వాతావరణమే, పొరుగు దేశాల్లో మైనారిటీలైన హిందువులపై దాడులకు ప్రేరణంగా మారుతోందని తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఏ ప్రభుత్వాలైనా విద్వేషాలను ప్రోత్సహించడం మానుకోవాలని సూచించారు.

# ఎంపీ ప్రియాంక చతుర్వేది లేఖ ఎఫెక్ట్! 'గ్రోక్'పై ఎక్స్‌కు కేంద్రం నోటీసులు

అసభ్యకర కంటెంట్‌ను తొలగించాలని ఆదేశించిన కేంద్రం

పల్లె వెలుగు




మహిళల గౌరవం, గోప్యత, భద్రతను ఉల్లంఘిస్తోందని ఆగ్రహం. 72 గంటల్లో తొలగింపుకు సంబంధించి నివేదికను అందించాలని ఆదేశం. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'ఎక్స్' కు చెందిన ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'లో అసభ్యకర కంటెంట్‌పై కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా స్పందించింది. గ్రోక్ సృష్టించిన అసభ్య, అశ్లీల, చట్టవిరుద్ధ కంటెంట్‌ను వెంటనే తొలగించాలని కేంద్ర ఎలక్ట్రానిక్, సమాచార, సాంకేతిక శాఖ నోటీసులు జారీ చేసింది. తీసుకున్న చర్యల నివేదికను 72 గంటల్లో అందజేయాలని, లేదంటే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఐటీ చట్టంలోని నిబంధనలు పాటించలేదంటూ 'ఎక్స్' భారత ప్రతినిధికి నోటీసులు జారీ చేసింది. ఐటీ చట్టం-2000, ఐటీ (ఇంటర్మీడియరీ మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) నిబంధనలు-2021ను 'ఎక్స్' సరిగ్గా అమలు చేయడం లేదని కేంద్రం పేర్కొంది. ముఖ్యంగా అశ్లీల, అసభ్య, పోర్నోగ్రాఫిక్, బాలలపై దౌర్జన్యానికి సంబంధించిన కంటెంట్ విషయంలో తగిన నియంత్రణ చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొంది. నకిలీ ఖాతాలతో గ్రోక్ ఏఐని ఉపయోగించి మహిళల ఫొటోలు, అసభ్యకర వీడియోలు సృష్టిస్తున్నట్లు పేర్కొంది. ఈ దుర్వినియోగం మహిళల గౌరవం, గోప్యత, భద్రతను తీవ్రంగా ఉల్లంఘిస్తోందని స్పష్టం చేసింది. కేవలం నకిలీ ఖాతాలకే పరిమితం కాకుండా, నిజమైన ఖాతాలపై ఉన్న మహిళల చిత్రాలను కూడా ఏఐ ప్రాంప్ట్‌ల ద్వారా వికృతంగా మార్చి ప్రచారం చేస్తున్నారని నోటీసులో పేర్కొంది. 'ఎక్స్'లో అసభ్యకర కంటెంట్‌కు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఇతర భాగస్వామ్య పక్షాల నుంచి ఎప్పటికప్పుడు ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయని పేర్కొంది.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1

# జాతీయ స్థాయి విలువిద్యలో మెరిసిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు





-విజేతలను అభినందించిన కర్నూలు రేంజ్ డిఐజి విక్రాంత్ పాటిల్

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :
హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన 5వ జాతీయ స్థాయి ట్రెడిషనల్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు అదుతే ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. ఈ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులను కర్నూలు రేంజ్ డిఐజి మరియు ఇన్‌చార్జ్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.

పతకాల హెూరు:డిసెంబర్ 27 నుండి 29 వరకు హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో ఆంధ్రప్రదేశ్ నుండి 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. హెూరాహెూరీగా సాగిన ఈ పోటీల్లో మన క్రీడాకారులు మొత్తం 23 పతకాలను కైవసం చేసుకున్నారు. అందులో:

**-బంగారు పతకాలు: 07**

**-రజత పతకాలు: 06**

**-కాంస్య పతకాలు: 10**

లక్ష్యంపై దృష్టి ఉంటేనే విజయం సాధ్యం: డిఐజి ఈ సందర్భంగా డిఐజి విక్రాంత్ పాటిల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం సాధారణ విషయం కాదని, అది క్రీడాకారుల నిరంతర కృషికి నిదర్శనమని కొనియాడారు. "విలువిద్య కేవలం లక్ష్యాన్ని ఛేధించడం మాత్రమే కాదు, అది క్రమశిక్షణ మరియు ఓర్పుకు ప్రతీక. జీవితంలో ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా, పరధ్యానం చెందకుండా ఛాంపియన్లలా ముందుకు సాగాలి. కఠిన శ్రమ, నిజాయితీ ఉంటే క్రీడల్లోనే కాకుండా జీవితంలోనూ ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు." అని ఆయన ఆకాంక్షించారు.

**న్యూ ఇయర్ వేడుకలు:**
పతకాలు సాధించిన ఉత్సాహంలో ఉన్న క్రీడాకారులు, అకాడమీలో నూతన సంవత్సర వేడుకలను కూడా ఘనంగా జరుపుకున్నట్లు కోచ్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రెడిషనల్ ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. వేణుగోపాల్ రెడ్డి, క్రీడాకారుల తల్లిదండ్రులు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన క్రీడాకారులకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

# శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు




పల్లె వెలుగు జనవరి 2
శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తూ డీజీసీఏ నిర?యం ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి విమానాలు రద్దు.జాతీయ రహదారులపై దట్టమైన పొగ అలుముకోవడంతో ఢీకొన్న వాహనాలు. తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 10 విమానాలను రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖపట్నంతో పాటు ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి వెళ్లవలసిన విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర?యం తీసుకుంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు మూడు రోజులుగా పొగమంచు కమ్ముకుంటోంది. ఈరోజు హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారులపై కూడా దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై పలు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. శంషాబాద్ నుంచి సుమారు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది.

# మాకు రక్షణ కల్పించి. మా స్థలాన్ని మాకు ఇప్పించి న్యాయం చేయండి

నందవరం పల్లె వెలుగు జనవరి 2
నా స్థలం విషయంలో న్యాయం చేయకపోతే నందవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఈనెల 7-1-2026 నుండి సామూహిక రిలే నిరాహార దీక్షలు చేపడతాను. నందవరం గ్రామానికి చెందిన కారుమంచి మల్లికార్జున సన్నాఫ్ శివారెడ్డి మరియు కారుమంచి బసవరాజు సన్నాఫ్ శివారెడ్డి అనే మేమిద్దరం అన్నదమ్ములు మాట్లాడుతూ.. మేము నందవరం గ్రామం స్థిరనివాసులము వృత్తిరీత్యా వంట మనిషిగా మరియు వ్యవసాయ కూలీ పనులు చేస్తూ జీవనాన్ని సాగిస్తూ సాగిస్తూ ఉన్నాము.. అయితే మా అవ్వ దగ్గర నుండి లింగాయత్ కాలనీలో 1/229 ఇంటి నెంబర్ మీద అసెస్మెంట్ నెంబర్ కింద మూడున్నర సెంట్లు స్థలం రావడం జరిగింది. మా అన్నదమ్ములకు మా అవ్వ దగ్గర నుండి రావడం జరిగింది.అర్థ సెంటు స్థలం లో ఇల్లును కట్టుకోవడం జరిగింది. అయితే ఈ స్థలానికి సంబంధించినటువంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు మరియు సస్మెంట్ నెంబరు ఇంటిగుత్త ప్రతి ఒక్కటి కూడా ధ్రువపత్రాలు మా దగ్గర ఉన్నాయి.. ఇదే మా స్థలం లేక మేము ఇల్లు కట్టుకోవాలని వెళుతుంటే. ఎటువంటి ధ్రువపత్రాలు లేనటువంటి తెలుగుదేశం పార్టీ అధికార పార్టీకి చెందిన నందవరం గ్రామ తెలుగుదేశం పార్టీ బూత్ ఇంచార్జ్ చిన్న మల్లన్న గౌడ్ పెద్ద మల్లన్న గౌడ్ పంపమ్మ మరియు వీరికి చెందినటువంటి కుమారులు కుమార్తెలు అందరు కలిసి మూకుబడిగా మాపై దాడి చేయడానికి వస్తున్నారు.. ఇందు కొడుతున్నారని ప్రశ్నించగా ఈ స్థలము మాది అంటూ మాకు రిజిస్ట్రేషన్ చేయించాలని లేకపోతే మిమ్మల్ని చంపివేస్తామని బెదిరిస్తున్నారుఅనేకసార్లు ఈ సమస్య గురించి ప్రజా దర్బారులో కూడా విన్నవించుకోవడం జరిగింది.. నేను కూడా గతంలో తెలుగుదేశం పార్టీ స్వర్గీయ బివి మోహన్ రెడ్డి దగ్గర వంట మనిషిగా పనిచేయడం జరిగింది.. అయితే మాకు ఎటువంటి అంగ బలం అర్థ బలం లేని దానికి వీరు మా పైకి వస్తూ మమ్మలను భయపెడుతున్నారు.. కాబట్టి మా స్థలం మాకు ఇప్పించాలని ఇది మా పెద్దల దగ్గర నుండి వచ్చిన ఆస్తి కాబట్టి మా స్థలం మాకు ఇప్పించాలని. పక్షంలో జనవరి ఏడవ తేదీ నుండి స్థానిక నందవరం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ముందు సామూహిక రిలే నిరాహార దీక్షలకు కూర్చుంటామని డిమాండ్ చేస్తున్నాం.. కాబట్టి నందవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దలు మా సమస్యను పరిష్కరించాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము.



# ఆసుపత్రి ఇనెక్షన్లను నివారించే సరికొత్త పెయింట్... పంజాబ్ వర్సిటీ పరిశోధకుల ఆవిష్కరణ








పల్లె వెలుగు జనవరి 2
ఆసుపత్రుల్లో ఇనెక్షన్లు తగ్గించే ప్రత్యేక పెయింట్ ఆవిష్కరణ. పంజాబ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల పరిశోధనకు భారత పేటెంట్ మంజూరు. గోడలు, ఫర్నిచర్‌పై ఉండే హానికారక బ్యాక్టీరియాను ఈ పెయింట్ నాశనం చేస్తుంది. కొవిడ్ సమయంలో పెరిగిన హాస్పిటల్ ఇనెక్షన్ల నివారణే లక్ష్యంగా పరిశోధన. ఈ పెయింట్ విషరహితం, మనుషులకు పూర్తిగా సురక్షితమని వెల్లడి. కొవిడ్ మహమ్మారి తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఆసుపత్రుల్లో సంక్రమించే ఇనెక్షన్లు (హాస్పిటల్ అక్వైర్డ్ ఇనెక్షన్స్) పెను సవాలుగా మారాయి. ఈ క్లిష్టమైన సమస్యకు పరిష్కారం చూపే దిశగా పంజాబ్ యూనివర్సిటీ (%ూఖ%) శాస్త్రవేత్తలు ఒక అదుతేమైన ఆవిష్కరణ చేశారు. ఆసుపత్రుల్లో ఇనెక్షన్ల వ్యాప్తిని గణనీయంగా తగ్గించగల ఒక ప్రత్యేకమైన పెయింట్ అడిటివ్‌ను (పెయింట్‌లో కలిపే పదార్థం) వారు అభివృద్ధి చేశారు. ఈ వినూత్న ఆవిష్కరణకు 2025 డిసెంబర్ 31న భారత ప్రభుత్వం పేటెంట్ మంజూరు చేసింది. ఈ పరిశోధన వెనుక ఉన్న నేపథ్యం కొవిడ్ మహమ్మారితో ముడిపడి ఉంది. ముఖ్యంగా 2021-22లో డెల్టా వేవ్ సమయంలో ఆసుపత్రుల్లో చేరిన ఎంతోమంది ఇతర ఇనెక్షన్ల బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. గోడలు, పడకలు, ఫర్నిచర్ వంటి వాటిని తాకడం ద్వారా బ్యాక్టీరియా వేగంగా వ్యాపించింది. బ్లాక్ ఫంగస్ వంటి తీవ్రమైన సమస్యలకు కూడా ఇది దారితీసింది. ఈ నేపథ్యంలో, డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ అండ్ నానోటెక్నాలజీకి చెందిన గౌరవ్ వర్మ నేతృత్వంలోని బృందం ఈ పరిశోధనను చేపట్టింది. ఈ పెయింట్‌ను గోడలకు వేసినప్పుడు, దానిపై ఉండే హానికారక బ్యాక్టీరియాను ఇది సమర్థవంతంగా నాశనం చేస్తుంది. ముఖ్యంగా, ఈ పదార్థం విషరహితమైనది కావడం, గాలిలో కలవకపోవడంతో ఆసుపత్రుల లోపల వినియోగానికి అత్యంత సురక్షితమైనదని శాస్త్రవేత్తలు తెలిపారు.

# ఎస్ వి మోహన్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు





-తెలిపిన ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 2
జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేకంగా ఆత్మీయ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు పట్టణానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి ని, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీ కే. చెన్నకేశవ రెడ్డి స్వగృహానికి ఆహ్వానించారు.అనంతరం పూలమాల మరియు శాలువాతో ఘనంగా సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ఆత్మీయ కార్యక్రమంలో లక్ష్మి గెడ్డం నారాయణ రెడ్డి. బుట్టారంగయ్య, రియాజ్ అహ్మద్. కడిమెట్ల శ్రీనివాస్ రెడ్డి,దారల శ్రీను.రంగన్న,తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశం పార్టీ నాయకత్వం మధ్య ఉన్న స్నేహబంధం, ఐక్యతను ప్రతిబింబిస్తూ, నూతన సంవత్సరంలో పార్టీ మరింత బలోపేతం దిశగా ముందుకు సాగాలన్న సంకల్పాన్ని తెలియజేసింది.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

శనివారం 03-01-2026


## 'సన్‌రైజ్ స్టేట్' నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు.. అరకు వీడియో షేర్ చేసిన సీఎం

-2026 తొలి సూర్యోదయం వీడియోను పంచుకున్న సీఎం చంద్రబాబు

-అల్లూరి జిల్లా అరకు లోయ నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు




పల్లె వెలుగు జనవరి 2

'సన్‌రైజ్ స్టేట్'గా ఏపీ బ్రాండింగ్‌ను మరోసారి చాటిచెప్పిన సీఎం. సోషల్ మీడియాలో వీడియోకు నెటిజన్ల నుంచి విశేష స్పందన. రాష్ట్ర పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా సీఎం పోస్ట్. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2026 నూతన సంవత్సరానికి వినూత్నంగా స్వాగతం పలికారు. జనవరి 1వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రఖ్యాత అరకు లోయలో ఉదయించిన తొలి సూర్యోదయం వీడియోను ఆయన సామాజిక మాధ్యమ వేదిక '%శ%'లో పంచుకున్నారు. ఈ అదుతేమైన ద ృశ్యాలతో పాటు, రాష్ట్రాన్ని 'సన్‌రైజ్ స్టేట్'గా అభివరి?స్తూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పొగమంచు కప్పిన కొండల నడుమ నుంచి బంగారు వర?ంలో ఉదయిస్తున్న సూర్యుడి ద ృశ్యాలు ఈ వీడియోలో కనువిందు చేశాయి. పోస్ట్ చేసిన కొద్ది సమయంలోనే ఈ వీడియోకు వేలాది వ్యూస్ రావడంతో పాటు, నెటిజన్ల నుంచి సానుకూల స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రానికి ప్రక ృతి ప్రసాదించిన అదుతే కానుకగా పలువురు కామెంట్లు చేశారు. తూర్పు కనుమలలో నెలకొని ఉన్న అరకు లోయ కాఫీ తోటలు, గిరిజన సంస్కృతి, ఉత్కంఠభరితమైన ప్రక ృతి ద ృశ్యాలకు ప్రసిద్ధి. దేశంలోనే తొలి సూర్యోదయం పడే రాష్ట్రాల్లో ఒకటి కావడంతో పాటు, ఆర్థిక పునరుజ్జీవం, అభివ ృద్ధిని లక్ష్యంగా చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను 'సన్‌రైజ్ స్టేట్'గా ప్రమోట్ చేస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి పోస్ట్ ఈ బ్రాండింగ్‌ను మరోసారి బలోపేతం చేసింది. ఈ పోస్ట్‌పై స్పందించిన నెటిజన్లు, అరకు అందాలను మరింతగా ప్రచారం చేసేందుకు ఫొటోగ్రఫీ పోటీలు నిర్వహించాలని సూచించారు. మరికొందరు తిరుమల వంటి పుణ్యక్షేత్రాల్లో తాము చూసిన సూర్యోదయ అనుభవాలను పంచుకున్నారు. దేశవ్యాప్తంగా అయోధ్య, గువాహటి వంటి ప్రాంతాల నుంచి కూడా తొలి సూర్యోదయం వీడియోలు షేర్ అయిన నేపథ్యంలో, ఏపీ సీఎం పోస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.?

## హైదరాబాద్‌లో న్యూ ఇయర్ 'కిక్కు'.. నగరంలో రికార్డు స్థాయిలో డ్రంకెన్ డ్రైవ్ కేసులు




పల్లె వెలుగు జనవరి 2

హైదరాబాద్‌లో అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు. పోలీసుల ఆంక్షలు బేఖాతర్ చేసిన మందుబాబులు. ఒక్క హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే 1198 మందిపై కేసుల నమోదు. తెల్లవారుజాము వరకు తనిఖీలు.. భారీగా వాహనాల సీజ్. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ భాగ్యనగర వాసులు అర్ధరాత్రి వేళ గ్రాండ్‌గా సంబరాలు చేసుకున్నారు. న్యూ ఇయర్ జోష్‌లో యువత ఆడిపాడి సందడి చేశారు. అయితే, సంబరాల పేరుతో నిబంధనలు ఉల్లంఘించిన మందుబాబులకు పోలీసులు గట్టి షాక్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, అర్ధరాత్రి వేళ రోడ్లపై అనవసరంగా తిరగవద్దని పోలీసులు ముందుగానే హెచ్చరించినప్పటికీ, చాలామంది ఈ ఆంక్షలను బేఖాతర్ చేశారు. దీంతో పోలీసులు నగరవ్యాప్తంగా విస్త ృత తనిఖీలు చేపట్టారు. న్యూ ఇయర్ సందర్భంగా హైదరాబాద్ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో పోలీసులు భారీ ఎత్తున డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రికార్డు స్థాయిలో కేసులు నమోదయ్యాయి. కేవలం హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే ఒక్క రాత్రికే 1,198 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేసిన వారి వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.

## కొత్త సంవత్సరం వేడుకల వేళ టిప్ గా రూ.501... డెలివరీ బాయ్ ఎమోషనల్ స్పందన

పల్లె వెలుగు జనవరి 2




న్యూ ఇయర్ వేళ డెలివరీ ఏజెంట్‌కు రూ.501 టిప్ ఇచ్చిన కస్టమర్. ఆలస్యంగా డెలివరీ చేసినా కస్టమర్ చూపిన దయ. "పెట్రోల్ ఖర్చులకు డబ్బులొచ్చాయి" అంటూ డెలివరీ బాయ్ భావోద్వేగ రిప్లై. సోషల్ మీడియాలో వైరల్ అయిన వాట్సాప్ చాట్. గిగ్ వర్కర్ల కష్టాలను తెలియజేస్తున్న ఘటనగా నెటిజన్ల ప్రశంసలు. న్యూ ఇయర్ వేడుకల వేళ ఓ ఫుడ్ డెలివరీ బాయ్ కి కస్టమర్ ఇచ్చిన భారీ టిప్, దానికి ఆ యువకుడు ఇచ్చిన భావోద్వేగపూరిత సమాధానం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటన గిగ్ వర్కర్ల కష్టాలను, చిన్నపాటి దయ చూపడం వల్ల కలిగే గొప్ప ప్రభావాన్ని తెలియజేస్తోంది. వివరాల్లోకి వెళితే, డిసెంబర్ 31 రాత్రి ఓ కస్టమర్ 'ఈట్‌క్లబ్' యాప్‌లో ఫుడ్ ఆర్డర్ చేశారు. రాత్రి 8:34 గంటలకు చేసిన ఆర్డర్, సుమారు గంటన్నర ఆలస్యంగా రాత్రి 10 గంటలకు డెలివరీ అయింది. డెలివరీ చేసిన బిట్టు అనే యువకుడు, తనకు ఇంకా 30 ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయంటూ తీవ్ర ఒత్తిడి నడుమ చెప్పాడు. అందరూ కొత్త సంవత్సర వేడుకల్లో ఉన్నప్పుడు, బిట్టు నవ్వుతూ తన పని తాను చేసుకుపోవడం చూసి కస్టమర్ చలించిపోయాడు. అతనికి మంచి నీళ్లు ఇచ్చి, కాసేపు విశ్రాంతి తీసుకోమని సూచించాడు. ఆ తర్వాత డెలివరీ బాయ్ బిట్టు అక్కడ్నించి వెళ్లిపోయాడు. అయితే, ఆ కస్టమర్ సదరు ఫుడ్ యాప్ నుంచి బిట్టు నంబర్ తీసుకుని, యూపీఐ ద్వారా రూ.501 టిప్‌గా పంపాడు. "హ్యాపీ న్యూ ఇయర్, ఇది మీ కుటుంబానికి ఉపయోగపడుతుందని ఆశిస్తున్నా" అని మెసేజ్ పెట్టాడు. దీనికి బిట్టు వాట్సాప్‌లో స్పందిస్తూ, "వెరీ వెరీ థాంక్ యు సో మచ్ సర్, ముఝే పెట్రోల్ కే లియే పైసా హెూ గయా" (సార్, చాలా చాలా ధన్యవాదాలు. పెట్రోల్ కు డబ్బులు లేని సమయంలో... మీరు పంపిన డబ్బుతో నాకు పెట్రోల్ ఖర్చు తీరిపోతుంది) అని రిప్లై ఇచ్చాడు. ఈ చాట్‌ను కస్టమర్ 'ఎక్స్' లో పోస్ట్ చేస్తూ, "ఈ రైడర్లు మన హీరోలు. మన జీవితాలను సులభతరం చేస్తారు. ఏ పనీ చిన్నది కాదు" అని రాసుకొచ్చారు.

## ఎయిర్ ఇండియా పైలట్లకు డీజీసీఏ షోకాజ్ నోటీసులు

పల్లె వెలుగు జనవరి 2




భద్రతా లోపాలున్నా విమానాలు నడిపిన పైలట్లు. రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశం. వరుస సాంకేతిక లోపాలతో ఎయిర్ ఇండియా సతమతం. భద్రతా ప్రమాణాల ఉల్లంఘనపై ఎయిర్ ఇండియా కాక్‌పిట్ సిబ్బందికి విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఢిల్లీ-టోక్యో మధ్య నడిచిన విమానాల్లో భద్రతా లోపాలు, నిబంధనల అతిక్రమణ ఉన్నా.. వాటిని పట్టించుకోకుండా విమానాలను నడిపినందుకు ఈ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ముఖ్యంగా ఢిల్లీ నుంచి టోక్యో వెళ్లిన -357, తిరుగు ప్రయాణంలో టోక్యో నుంచి ఢిల్లీ వచ్చిన -358 విమానాల నిర్వహణలో లోపాలు జరిగినట్లు డీజీసీఏ గుర్తించింది. ఈ విమానాలకు సంబంధించిన 'మినిమమ్ ఎక్విప్‌మెంట్ లిస్ట్ ' నిబంధనలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఇది కేవలం ఒక్కసారి జరిగిన పొరపాటు కాదని, గతంలోనూ వేరే సెక్టార్లలో ఇలాంటి ఉల్లంఘనలే జరిగాయని డీజీసీఏ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌క్రాఫ్ట్ రూల్స్, సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం.. బాధ్యులైన పైలట్లపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో చెప్పాలని ప్రశ్నించింది. మరోవైపు గత నెలలో ఢిల్లీ-ముంబై విమానం 887) ఇంజిన్ సమస్యతో వెనక్కి వచ్చిన ఘటనపైనా డీజీసీఏ విచారణ జరుపుతోంది. ఆ విమానం టేకాఫ్ అయిన కాసేపటికే రెండో ఇంజిన్‌లో ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోవడంతో పైలట్లు వెంటనే ఆ ఇంజిన్‌ను షట్ డౌన్ చేసి ఢిల్లీలో సురక్షితంగా ల్యాండ్ చేశారు. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానాల్లో వరుసగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నా వాటిని నడపడంపై డీజీసీఏ ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ ఘటనలన్నింటిపైనా డైరెక్టర్ ఎయిర్ సేఫ్టీ పర్యవేక్షణలో లోతైన దర్యాప్తు కొనసాగుతోంది.

## సూర్యాపేటకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం: రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



- ముస్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- ఆశావాహులు ఈనెల ఐదు నుంచి దరఖాస్తులు సమర్పించాలి

సూర్యాపేట జనవరి 02 ( పల్లె వెలుగు ప్రతినిధి):




సూర్యాపేటకు న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ,సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి రాష్ట్ర ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ ,డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, పీసీసీ ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించేలా ముందస్తు ప్రణాళికలు రూపకల్పన చేసేందుకు రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఈ సన్నాహక కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ ఓటర్ జాబితా విడుదలైందని ఆయా అవార్డుల నాయకులు అధికారులతో మాట్లాడి ఓటరు జాబితా పై సందేహాలు నివ ృత్తి చేసుకోవాలన్నారు. వ్యూహారచనలో వెనక పడద్దని వార్డులో ఉండి వార్డు హద్దులు ప్రజలను కలుసుకొని సమస్యలు తెలుసుకోవాలన్నారు. ఈ నెల ఐదు నుంచి సంక్రాంతి పండుగ వరకు మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. రిజర్వేషన్లు మారే అవకాశాలు ఉంటే ఇతర వార్డులకు వెళ్లాల్సి వస్తే ఆ వార్డుల నుంచి, తమ భార్య తల్లి పేర పోటీ చేయాలని చూస్తే వారి పేరున కూడా దరఖాస్తులు సమర్పించాలన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో 48 వార్డులకు సుమారు 500 పైనే అప్లికేషన్లు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. వార్డుల అభ్యర్థుల మున్సిపల్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రత్యేక మ్యానిఫెస్టోను విడుదల చేస్తుందని అందులో వార్డుల వారిగా చేపట్టాల్సిన విషయాలను చేర్చేందుకు వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేస్తామన్నారు. వార్డుల్లో అభ్యర్థులు కానీ నాయకులు కానీ ఎక్కడ ఎలాంటి పొరపాట్లు చేయవద్దని మనం చేసే చిన్న పొరపాటు ప్రభావం పార్టీతో పాటు ఎన్నికలపై పడుతుందన్నారు. పట్టణ అభివ ృద్ధి అధికార పార్టీ కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి అందరూ కలసి కట్టుగా పని చేసి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1



## అఖిల్ అక్కినేని 'లెనిన్' మూవీలో 'భారతి'గా భాగ్యశ్రీ బోర్సే... లుక్ ఇదిగో!

-అఖిల్ అక్కినేని 'లెనిన్' సినిమా నుంచి హీరోయిన్ ఫస్ట్ లుక్ విడుదల
-'భారతి' పాత్రలో నటి భాగ్యశ్రీ బోర్సేను పరిచయం చేసిన చిత్రబృందం





జనవరి 5న సినిమా నుంచి తొలి పాటను రిలీజ్ చేయనున్నట్లు ప్రకటన. శ్రీలీల స్థానంలో ఈ ప్రాజెక్టులోకి వచ్చిన నటి భాగ్యశ్రీ బోర్సే 2026 వేసవిలో సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు?.అక్కినేని అఖిల్ హీరోగా, మురళి కిశోర్ అబ్బూరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లెనిన్'. భారీ అంచనాల మధ్య రూపొందుతున్న ఈ సినిమా నుంచి మేకర్స్ కీలకమైన అప్డేట్ ఇచ్చారు. ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్న భాగ్యశ్రీ బోర్సే ఫస్ట్ లుక్ పోస్టర్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఈ చిత్రంలో ఆమె 'భారతి' అనే పాత్రలో నటిస్తున్నట్లు ప్రకటించారు. నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తమ సోషల్ మీడియా ఖాతాలో ఈ పోస్టర్‌ను పంచుకుంది. "లెనిన్ ప్రేమ.. భారతిని పరిచయం చేస్తున్నాం" అనే క్యాప్షన్‌తో పోస్టర్‌ను రిలీజ్ చేసింది. అంతేకాకుండా, సినిమా నుంచి మొదటి సింగిల్‌ను జనవరి 5న విడుదల చేయనున్నట్లు తెలిపింది. ఈ పోస్టర్ ద్వారా 2026 వేసవిలో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది.

## ప్రభాస్ ఫ్యాన్స్‌కు 'ది రాజా సాబ్' న్యూ ఇయర్ స్పెషల్ గిఫ్ట్

'ది రాజా సాబ్' నుంచి 'రాజే యువరాజే' అంటూ సాగే ఫుల్ సాంగ్ విడుదల

-జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా మూవీ గ్రాండ్ రిలీజ్




డార్లింగ్ కెరీర్‌లోనే తొలి హారర్ ఫాంటసీ చిత్రం. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపుదిద్దుకున్న ప్రతిష్టా'త్మక చిత్రం 'ది రాజా సాబ్'. సంక్రాంతి కానుకగా ఈ నెల 9న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. విడుదలకు మరో ఎనిమిది రోజుల సమయం మాత్రమే ఉండటంతో చిత్ర బృందం ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా నూతన సంవత్సరం సందఠరేగా ప్రభాస్ అభిమానులకు చిత్ర యూనిట్ ఓ మ్యూజికల్ సర్ ప్రైజ్ ఇచ్చింది. క్రిస్మస్ సందఠరేగా ప్రోమోతో ఆకట్టుకున్న 'రాజే యువరాజే' పాట ఫుల్ లిరికల్ వీడియోను న్యూ ఇయర్ గిఫ్ట్‌గా మేకర్స్ తాజాగా విడుదల చేశారు. "రాజే యువరాజే.. కొలిచేటి తొలి ప్రేమికుడే.. నడిపించేది అతడే" అంటూ సాగే ఈ మెలోడీ సాంగ్ వినసొంపుగా ఉంది. తమన్ స్వరపరిచిన ఈ ట్యూన్ చాలా ఫ్రెష్‌గా ఉందంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇండియాలోనే బిగ్గెస్ట్ హారర్ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఇది డార్లింగ్ కెరీర్‌లోనే ఇది తొలి హారర్ జోనర్ చిత్రం కావడం విశేషం. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మించిన ఈ చిత్రంలో సంజయ్ దత్, బ్రహ్మానందం, సముద్రఖని వంటి భారీ తారాగణం నటించింది. ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా దర్శకుడు మారుతి ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని, సంక్రాంతికి బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించడం ఖాయమని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## తొలిసారిగా నటుడిగా కెమెరా ముందుకు వస్తున్న ఏఆర్ రెహ్మాన్... ఎవరి సినిమాలోనో తెలుసా?




ప్రభుదేవా హీరోగా తెరకెక్కుతున్న 'మూన్‌వాక్' చిత్రం. ఈ సినిమాతో నటుడిగా ఎంట్రీ ఇస్తున్న ఏఆర్ రెహమాన్. కోపమున్న యువ దర్శకుడి పాత్రలో కనిపించనున్న ఆస్కార్ విన్నర్. సినిమాలోని మొత్తం 5 పాటలను స్వయంగా పాడిన రెహమాన్. 2026 మే నెలలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం. ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ తన అభిమానులకు భారీ సర్ ప్రైజ్ ఇవ్వనున్నారు. దశాబ్దాలుగా తన సంగీతంతో కోట్లాది మందిని ఉర్రూతలూగించిన ఆయన, ఇప్పుడు వెండితెరపై నటుడిగా ఆరంగేట్రం చేస్తున్నారు. ప్రభుదేవా ప్రధాన పాత్రలో మనోజ్ ఎన్.ఎస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మూన్‌వాక్' చిత్రంలో రెహమాన్ నటించనున్నారు. బిహైండ్‌వుడ్స్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన క్యారెక్టర్ పోస్టర్లు తాజాగా విడుదలై ఆసక్తిని రేపుతున్నాయి. విశేషమేమిటంటే.. ఈ చిత్రంలో రెహమాన్ సంగీత దర్శకుడిగా కాకుండా, ఒక కల్పిత పాత్రలో కనిపించనున్నారు. ఆయన ఇందులో ఓ 'కోపమున్న యువ దర్శకుడి' పాత్రను పోషిస్తున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. అంతేకాకుండా, తన కెరీర్లో తొలిసారిగా ఈ సినిమాలోని మొత్తం ఐదు పాటలను రెహమానే స్వయంగా పాడటం మరో విశేషం. ఈ సందఠరేగా దర్శకుడు మనోజ్ ఎన్.ఎస్ మాట్లాడుతూ.. "ప్రభుదేవా, ఏఆర్ రెహమాన్‌లతో కలిసి 'మయిలే' అనే పాటను షూట్ చేయడం అదుతేమైన అనుభవం. ఈ పాటలో రెహమాన్ సార్ కనిపిస్తారు. ఆ తర్వాత నేను చెప్పిన కథ నచ్చడంతో ఆయన సినిమాలో ఒక పూర్తి స్థాయి సన్నివేశంలో నటించడానికి ఒప్పుకున్నారు. ఇది ప్రేక్షకులకు కచ్చితంగా సర్ ప్రైజ్ ఇస్తుంది" అని తెలిపారు. ఇక ఈ చిత్రంలో ప్రభుదేవా 'బాబుట్టి' అనే యువ కొరియోగ్రాఫర్ పాత్రలో నటిస్తుండగా, ప్రముఖ కమెడియన్ యోగి బాబు ఏకంగా మూడు విభిన్న పాత్రల్లో (కవరిమాన్ నారాయణన్, ఆట్టుక్కాల్ అళగు రాజా, దుబాయ్ మాథ్యూ) కనిపించనున్నారు. వీరితో పాటు అర్జున్ అశోక్, అజు వర్గీస్, రెడిన్ కింగ్స్ లే తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఫుల్ లెంగ్త్ కామెడీ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని 2026 మే నెలలో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

## కెరీర్‌కు సంబంధించి కీలక నిర?యం తీసుకున్న అలియా భట్

-తల్లి అయిన తర్వాత అలియా జీవితంలో కీలక మార్పు
-ఇకపై ఒక్కో సినిమాను మాత్రమే చేస్తానన్న అలియా




తన జీవితం చాలా సంతోషంగా ఉందన్న టాప్ హీరోయిన్. బాలీవుడ్ స్టార్ హీరోయిన్ అలియా భట్ ఇప్పుడు తన కెరీర్‌లో మరో కొత్త దశను ఆస్వాదిస్తోంది. వరుసగా సినిమాలు చేస్తూ ఇండస్ట్రీలో టాప్‌లో కొనసాగుతున్న అలియా... తాజాగా తన పని తీరులో కీలక మార్పులు చేసుకుంటోంది. ఇప్పటివరకు ఒకేసారి రెండు మూడు సినిమాలు చేయడమే అలవాటుగా ఉన్న ఆమె, ఇకపై ఆ పద్ధతికి గుడ్‌బై చెప్పాలని నిర?యించుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాది అలియా 'ఆల్ఫా', 'లవ్ అండ్ వార్' వంటి భారీ చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సినిమాలతో బిజీగా ఉంటూనే, మరోవైపు తల్లిగా తన బాధ్యతలకు పూర్తి ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై అలియా స్పష్టమైన నిర?యం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అలియా, మాతృత్వం తన జీవితాన్ని ఎలా మార్చిందో ఓపెన్‌గా మాట్లాడింది. "రాహా మా జీవితంలోకి వచ్చిన తర్వాత నా ప్రొఫెషనల్ లైఫ్ పూర్తిగా మారిపోయింది. బిడ్డను చూసుకోవాల్సిన బాధ్యత కారణంగా నా పనిలో సహజంగానే వేగం తగ్గింది. అయినా నేను చాలా సంతృప్తిగా, సంతోషంగా ఉన్నాను" అని అలియా చెప్పింది.

## త్రివిక్రమ్‌పై మరోసారి విరుచుకుపడ్డ పూనమ్ కౌర్!




త్రివిక్రమ్ శ్రీనివాస్ వీడియోపై పూనమ్ కౌర్ ఘాటు వ్యాఖ్యలు. మహిళలను మానసిక క్షోభకు గురిచేసే దుర్మార్గుడని ఆరోపణ. అలాంటి వారికి మీడియా మద్దతు ఇవ్వడం వల్లే వేధింపులు పెరుగుతున్నాయని కామెంట్. బాధ్యతారాహిత్యాన్ని 'మా' అసోసియేషన్ ప్రశ్నించడం లేదంటూ ఆవేదన. ప్రముఖ సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌ను ఉద్దేశించి నటి పూనమ్ కౌర్ మరోసారి సోషల్ మీడియా వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. ఆయన మహిళలకు తీవ్రమైన మానసిక క్షోభను మిగిల్చే ఒక "దుర్మార్గుడు" అని, ఎలాంటి పరిణామాలు ఎదుర్కోకుండా తప్పించుకోగలుగుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనికి కొన్ని మీడియా సంస్థలు, 'మా' (మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్) వంటి పరిశ్రమ సంఘాలు అండగా నిలవడమే కారణమని ఆమె ఆరోపించారు. డిసెంబర్ 30, 2025న 'లో ఆమె చేసిన ఈ పోస్ట్, టాలీవుడ్‌లో చాలాకాలంగా ఉన్న వివాదాన్ని మళ్ళీ తెరపైకి తెచ్చింది. 2001లో వచ్చిన 'నువ్వు నాకు నచ్చావ్' సినిమా రీ-రిలీజ్ ప్రమోషన్‌లో భాగంగా దర్శకుడు త్రివిక్రమ్ మాట్లాడిన వీడియోపై పూనమ్ స్పందించారు. ఆ వీడియోలో త్రివిక్రమ్.. డబ్బు, కీర్తి కంటే గౌరవాన్ని తెచ్చిపెట్టే సినిమాల గురించి తాత్వికంగా మాట్లాడారు. దీనిపై స్పందిస్తూ పూనమ్ , "ఆయనో దుర్మార్గుడు. మహిళలను మానసిక క్షోభకు గురిచేసి ఏమీ ఎరగనట్టు వెళ్ళిపోగలడు. ఎందుకంటే మీలాంటి మీడియా సంస్థలు, 'మా' అసోసియేషన్ అతనికి మద్దతిస్తున్నాయి. అతని లాంటి వారిని జవాబుదారీ చేయకుండా వదిలేస్తున్నాయి," అని పోస్ట్ చేశారు. ఇలాంటి వ్యక్తులు మహిళలను వేధిస్తూ వారిని మానసికంగా కుంగదీస్తున్నారని, చిన్న చిన్న విషయాలకు స్పందించే 'మా' అసోసియేషన్ ఇలాంటి తీవ్రమైన అన్యాయాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గత కొన్నేళ్లుగా పూనమ్ కౌర్, త్రివిక్రమ్‌పై ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. త్రివిక్రమ్ చర్యల వల్లే తన కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితం కూడా దెబ్బతిన్నదని, వృత్తిపరంగా, రాజకీయంగా నష్టపోయానని ఆమె గతంలో పలుమార్లు ఆరోపించారు. త్రివిక్రమ్‌కు అత్యంత సన్నిహితుడైన నటుడు, రాజకీయ నాయకుడు పవన్ కల్యాణ్ గురించి కూడా ఆమె కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 2024లో జానీ మాస్టర్‌పై వచ్చిన ఆరోపణల సమయంలో కూడా, తాను గతంలో త్రివిక్రమ్‌పై చేసిన ఫిర్యాదులను 'మా' అసోసియేషన్ పునఃపరిశీలించాలని ఆమె డిమాండ్ చేశారు.

## ఇవేం పెళ్లిళ్లు .. ఇవెక్కడి దారుణాలు?: 'బలగం' మురళీధర్ గౌడ్!

-పరిస్థితులు బాగోలేవన్న మురళీధర్ గౌడ్
పెళ్లిళ్లు నిలబడటం లేదంటూ ఆవేదన
పెద్దవాళ్లు లేకపోవడమే కారణమని వ్యాఖ్య
-మితిమీరిన స్వేఛ్ేపట్ల అసంతృప్తి.




'బలగం' సినిమాతో మరింత పాప్యులర్ అయిన నటుడు మురళీధర్ గౌడ్. కేరక్టర్ ఆర్టిస్టుగా ఇప్పుడు ఆయన చాలా బిజీ. తాజాగా 'సిగ్నేచర్ స్టూడియోస్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన అనేక విషయాలను గురించి మాట్లాడారు. ముఖ్యంగా పెళ్లిళ్లు .. వైవాహిక జీవితాన్ని గురించి ఆయన స్పదించారు. 'ఇప్పుడు సమాజంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. పెళ్లి చేసుకున్నవారు కొన్ని వారాల పాటు కలిసి ఉండటం కష్టమైపోతోంది" అని అన్నారు. 'రీసెంటుగా నాకు బాగా తెలిసిన ఒక సంఘటన గురించి చెబుతున్నాను. అబ్బాయి - అమ్మాయి ఇద్దరూ బాగా చదువుకున్నవారు .. డబ్బున్న వారు కూడా. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి పెద్దవాళ్లు పెళ్లి చేశారు .. హనీమూన్ కి పంపించారు. కానీ అక్కడి నుంచి చెరో ఫ్లైట్ లో వాళ్లు ఎవరింటికి వాళ్లు వెళ్లిపోయారు. ఇక విడిపోకుండా .. వేరుగా వెళ్లిపోకుండా కలిసి ఉన్నట్టుగా కనిపించేవారి సంఖ్య కూడా చాలా ఎక్కువనే" అని అన్నారు. "భార్యాభర్తలు ఈ స్థాయిలో విడిపోవడానికి నాకు కనిపిస్తున్న ప్రధానమైన కారణం, ఇంట్లో పెద్దలు లేకపోవడమే. ఎప్పుడైతే ఇంట్లో పెద్దలు లేకపోవడం మొదలైందో .. ఇంటి దగ్గర ఉండి అడిగేవారు లేరో .. అప్పటి నుంచి పిల్లలకి పూర్తి స్వేఛ్ేలభిస్తోంది. వాళ్ల ఆలోచనలకు అడ్డుకట్ట వేసేవారంటూ లేకుండా పోయారు. భయభక్తులు .. కట్టుబాట్లు చెప్పేవారు లేకుండా పోయారు. ఇక ఈ తరాన్ని చెడగొట్టడంలో ఫోన్ కూడా ముఖ్యమైన పాత్రనే పోషిస్తోంది" అని చెప్పారు.

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

శనివారం 03-01-2026


(క్రీడావిభాగం)

## అంతర్జాతీయ క్రికెట్‌కు ఉస్మాన్ ఖవాజా గుడ్‌బై

**సిడ్నీ టెస్ట్ చివరిదంటూ ప్రకటన**



సిడ్నీ:ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెబుతున్నట్లు ప్రకటించాడు. 2010-11లో ఈ మైదానంలోనే యాషెస్ సిరీస్‌లో అరంగేట్రం చేసిన ఖవాజా.. మళ్లీ అదే మైదానంలో ఇంగ్లండ్‌తో జరిగే చివరి టెస్ట్ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌నుంచి వైదొలుగుతున్నాడు. ఇంగ్లండ్‌తో ఐదో టెస్ట్ ప్రారంభానికి ముందు జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 39ఏళ్ల ఖవాజా ఈ విషయాన్ని వెల్లడించాడు. 'నేను ఊహించిన దానికంటే క్రికెట్ ఎక్కువే ఇచ్చింది. ఇది నేను ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకం, ఆటకు మించి స్నేహితులు మరింత ప్రోత్సాహాన్నిచ్చారు' అని పేర్కొన్నాడు. యాషెస్ సిరీస్ పెర్త్ టెస్ట్‌లో గాయపడ్డ ఖవాజా.. రెండో టెస్ట్‌కు దూరమయ్యాడు. 3వ టెస్ట్‌కు స్మిత్ దూరం కావడంతో మిడిలార్డర్ బ్యాటింగ్‌కు దిగి 82, 40పరుగులతో రాణించాడు. ఈ టెస్ట్‌లో ఆసీస్ గెలిచి సిరీస్ కైవసం చేసుకోగా.. స్వల్ప స్కోర్లు నమోదైన బాక్సింగ్ డే టెస్ట్‌లో 29, 0 పరుగులతో నిరాశపరిచాడు. ఖవాజా 87టెస్టుల్లో 43.39 సగటుతో 16 సెంచరీలతో సహా 6,206పరుగులు చేశాడు.

## ఆ మూడు సమస్యలు అధిగమిస్తే.. మూడు ఐసిసి టైటిళ్లు మనవే

2026లో అండర్-19, రెండు టి20 ప్రపంచ కప్ టోర్నీలు. 2026లో భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు(బిసిసిఐ) ప్రధానంగా ఆ మూడు ప్రశ్నలపై ద ృష్టి సారిస్తే మంచిది. 2025 ఏడాదిలో ప్రధానంగా ఆ మూడు ప్రశ్నలే అభిమానులను తీవ్ర మానసిక క్షోభకు గురిచేశాయి. అందులో ఒకటి టి20ల్లో సూర్యకుమార్ యాదవ్ ప్రదర్శన కాగా.. రెండోది టీమిండియా కోచ్ గౌతమ్ గంభీర్ తీసుకొనే ఏకపక్ష నిర?యాలు. ఇక మూడోది స్వదేశంలో టీమిండియా ఆడే టెస్టుల్లో సిరీస్ కోల్పోవడం. 2026లో కనీసం ఆ మూడు సమస్యలను టీమిండియా అధిగమిస్తే.. ఈ ఏడాది జరిగే మూడు ప్రపంచకప్ టైటిళ్లు భారత్‌కు దక్కనున్నాయి. జనవరిలో ఐసిసి అండర్-19 వన్డే ప్రపంచకప్ జరగనుంది. అలాగే ఫిబ్రవరిలో ఐసిసి టి20 ప్రపంచకప్, జూన్‌లో మహిళల టి20 ప్రపంచకప్‌లు జరగనున్నాయి. ఈ మూడు టైటిళ్లను భారతజట్టు కైవసం చేసుకోవాలంటే పై సమస్యలన్నింటినీ అధిగమించాల్సి ఉంది.



**-సూర్యకుమార్ యాదవ్ ఫామ్**

టి20 స్పెషలిస్ట్ బ్యాటర్‌గా పేరున్న సూర్యకుమార్ యాదవ్.. ఈ ఫార్మాట్‌లో సారథ్యం వహించిన అనంతరం బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్నాడు.

## సిడ్నీ టెస్ట్‌కు ఆసీస్ జట్టు ఇదే!



యాషెస్ సిరీస్ ఐదో, చివరి టెస్ట్‌కు జట్టును క్రికెట్ ఆస్ట్రేలియా(సిఎ) గురువారం ప్రకటించింది. బాక్సింగ్ డే టెస్ట్‌లో అనూహ్యంగా ఓటమిపాలైన ఆసీస్ జట్టు.. కనీసం చివరి మ్యాచ్‌లోనూ గెలిచి 4-1తో సిరీస్‌ను కైవసం చేసుకోవాలని చూస్తోంది. అలాగే కొత్త ఏడాది విజయంతో ప్రారంభించాలని ఆస్ట్రేలియా జట్టు భావిస్తోంది. దీంతో నెట్స్‌లో ఆసీస్ ఆటగాళ్లు చెమటోడ్చారు. డిసెంబర్ 4నుంచి ఐదోటెస్ట్ ప్రారంభం కానుండగా.. మూర్రోజుల ముందే ఆసీస్ ఆటగాళ్లు నెట్స్‌లో ప్రాక్టీస్ షురూ చేయడానికి కారణం ఇదే. ఇక ఆసీస్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ఈ టెస్ట్ తర్వాత ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకుతాడని సమాచారం. మెల్ బోర్న్ మైదానంలో ఇంగ్లండ్ జట్టు 14ఏళ్ల తర్వాత తొలిసారి విజయం సాధించి ఆసీస్‌కు గట్టి ఝలక్ ఇచ్చిన విషయం తెలిసిందే.

జట్టు: స్మిత్(కెప్టెన్), హెడ్, వెబ్‌స్టర్, లబూషేన్, క్యారీ(వికెట్ కీపర్), డగెట్, గ్రీన్, ఇంగ్లిస్, ఖవాజా, మరీ?ే నెసెర్, రిచర్డుసన్, స్టార్క్, బోలండ్.

## శ్రీలంక బౌలింగ్ కోచ్‌గా మలింగ

**-కీలక బాధ్యతలు అప్పగించిన బోర్డు**



కొలంబో: 2026 టి20 ప్రపంచకప్‌నకు సన్నాహాల్లో భాగంగా శ్రీలంక క్రికెట్ బోర్డు కీలక నిర?యం తీసుకుంది. పేస్ దిగ్గజం, యార్కర్ స్పెషలిస్ట్ లసిత్ మలింగను జాతీయ జట్టుకు 'ఫాస్ట్ బౌలింగ్ సలహాదారు'గా నియమించింది. ఈ మెగా టోర్నీకి భారత్‌తో పాటు శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. మలింగ నియామకం స్వల్పకాలిక ప్రాతిపదికన జరిగింది. దాదాపు నెల రోజుల పాటు మలింగ ఈ బాధ్యతల్లో కొనసాగుతాడని లంక బోర్డు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. టి20 ఫార్మాట్‌లో అత్యంత కీలకమైన 'డెత్ బౌలింగ్' (చివరి ఓవర్లు) వేయడంలో పేసర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో మలింగకు ఘనమైన రికార్డు ఉంది. 30టెస్టులు, 226వన్డేలు, 84టి20 మ్యాచ్‌లు ఆడిన ఈ వెర్సటైల్ పేసర్.. 2014లో శ్రీలంక టి20 ప్రపంచకప్ గెలవడంలో కీలక పాత్ర పోషించాడు. ఐసిసి పురుషుల టి20 ప్రపంచకప్ ఫిబ్రవరి 7న ప్రారంభం కానుంది. కొలంబోలో తొలి మ్యాచ్ జరగనుంది. స్వదేశంలో జరుగుతున్న ఈ మెగా టోర్నీ కోసం శ్రీలంక జట్టును సన్నద్ధం చేయడంలో మలింగ అనుభవం ఎంతగానో ఉపయోగపడుతుందని బోర్డు భావిస్తోంది.

## ఆస్ట్రేలియా జట్టు ప్రకటన



టీ20 వరల్డ్ కప్ -2026 ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. ఈ టోర్నీని భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో ఆయా దేశాలు టీ20 వరల్డ్ కప్ ఆడే తమ జట్టును ప్రకటిస్తున్నాయి. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు కూడా తమ జట్టును ప్రకటించింది. మిచెల్ మార్ష్ సారథ్యంలో.. 15 మంది సభ్యులతో కూడిన తమ బ ృందాన్ని ఆస్ట్రేలియా క్రికెట్ ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది.టీ20 వరల్డ్ కప్ ఈ ఏడాది ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరగనుంది. ఈ టోర్నీని భారత్, శ్రీలంక దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో ఆయా దేశాలు టీ20 వరల్డ్ కప్ ఆడే తమ జట్టును ప్రకటిస్తున్నాయి. ఇటీవలే బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియా బోర్డు కూడా తమ జట్టును ప్రకటించింది. మిచెల్ మార్ష్ సారథ్యంలో.. 15 మంది సభ్యులతో కూడిన తమ బ ృందాన్ని ఆస్ట్రేలియా క్రికెట్ ప్రకటించింది. సోషల్ మీడియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది.ప్రస్తుతం ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య యాషెస్ సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వెన్నెముక గాయం నుంచి కోలుకుంటున్న కమిన్స్, అడిలైడ్‌లో జరిగిన మూడో టెస్ట్‌లో మాత్రమే ఆడాడు. అతడికి జనవరి చివరి వారంలో స్కాన్ నిర్వహించనున్నారు. దాని ఫలితం ఆధారంగా ప్రపంచ కప్ ఆడే తుది జట్టులో అతడు భాగమవుతాడో.. లేదా తెలుస్తుంది. ఇదే సమయంలో సెలక్టర్ల ఛైర్మన్ జార్జ్ బెయిలీ పలు కీలక విషయాలను వెల్లడించాడు. గాయాల నుంచి కమిన్స్, హేజిల్‌వుడ్, డేవిడ్‌లు కోలుకుంటున్నారని తెలిపాడు. ఈ ముగ్గురూ టోర్నమెంట్ సమయానికి ఫిట్‌గా ఉంటారని అతడు విశ్వాసం వ్యక్తంచేశారు. ఇటీవల జరిగిన బిగ్‌బాష్ లీగ్ మ్యాచ్‌లో డేవిడ్ గ్రేడ్ టూ హామ్‌స్ట్రింగ్ గాయానికి గురైన సంగతి తెలిసిందే. అలాగే హేజిల్‌వుడ్ హామ్‌స్ట్రింగ్ గాయం తర్వాత చీలమండల నొప్పితో యాషెస్ సిరీస్ 2025-26కు దూరమయ్యాడు.

**-టీ20 వరల్డ్ కప్-2026 ఆస్ట్రేలియా జట్టు:**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానెల్లీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మ్యాథ్యూ కున్హెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మ్యాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

## విజయ్ హజారే వన్డే టోర్నీ బరిలో హార్దిక్



న్యూఢిల్లీ: టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కీలక నిర?యం తీసుకున్నాడు. బిసిసిఐ ఆదేశాల మేరకు మరోసారి దేశవాళీ క్రికెట్ బరిలో దిగనున్నాడు. ఆసియా టి20 కప్-2025 సందరరేగా గాయపడిన హార్దిక్ పాండ్యా.. దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీతో కాంపిటేటివ్ క్రికెట్‌లో రీఎంట్రీ ఇవ్వనున్నాడు. విజయ్ హజారే టోర్నీలో భాగంగా జనవరి 3, 8న బరోడాజట్టు విదర?ే చండీగఢ్ జట్లతో ఆడే మ్యాచ్‌లలో హార్దిక్ ఆడనున్నాడు. కేవలం ఈ రెండు మ్యాచ్‌లలో హార్దిక్ పాండ్యా ఆడేందుకు మాత్రమే నిర?యించుకున్నట్లు తెలిపాడు. అయితే, ఈ రెండు మ్యాచ్‌లకు మధ్య బరోడా.. జమ్మూ కశ్మీర్‌తో జనవరి 6న తలపడనుంది. ఈ మ్యాచ్‌కు మాత్రం హార్దిక్ పాండ్యా దూరంగా ఉండనున్నాడు. టీ20 ప్రపంచకప్-2026 సన్నాహకాల ద ృష్ట్యా ఈ మేరకు విశ్రాంతి తీసుకుంటూ.. తదుపరి మ్యాచ్‌లలో ఆడనున్నాడు. టీమిండియా తదుపరి న్యూజిలాండ్‌తో స్వదేశంలో వన్డే సిరీస్ ఆడనున్న విషయం తెలిసిందే. పాండ్యా మ్యాచ్ ఫిట్‌నెస్ కోసం బరోడా తరఫున బరిలో దిగనున్నట్లు తెలుస్తోంది. ఇక బిసిసిఐ ఆదేశాల మేరకు ఇప్పటికే భారత బ్యాటింగ్ దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, రిషబ్ పంత్ తమ సొంత జట్ల తరఫున రెండేసి మ్యాచ్‌లు ఆడారు. అలాగే శుబ్‌మన్ గిల్, అర్ష్‌దీప్ సింగ్ తదుపరి మ్యాచ్‌లలో పంజాబ్‌కు ఆడతారు. సంజూ శాంసన్ కేరళ తరఫున, రవీంద్ర జడేజా సౌరాష్ట్ర తరఫున బరిలోకి దిగనున్నారు.

## సచిన్ కూతురిపై ట్రోలింగ్.. మండిపడుతున్న అభిమానులు!




క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూతురు సారా టెండూల్కర్ గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. సచిన్ కూతురుగా పరిచయమై మంచి పాపులారిటీ సంపాదించుకున్న సారా టెండూల్కర్ సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉంటుంది. లేటెస్ట్‌గా గోవాలో సారా.. ప్రత్యక్షమైనట్లు సోషల్ మీడియాలో వీడియో వైరల్ అవుతోంది. ఇంటర్నెట్ డెస్క్: క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమార్తె, వ్యాపారవేత్త అయిన సారా టెండూల్కర్ సోషల్ మీడియాలో తీవ్రమైన ట్రోలింగ్‌ను ఎదుర్కొంటోంది. దీనికి కారణం.. కొత్త సంవత్సరం వేళ ఆమె గోవా వీధుల్లో తన స్నేహితులతో తిరుగుతున్నట్లు ఉన్న ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోను ఎప్పుడు రికార్డ్ చేశారో అనే దానిపై స్పష్టత లేదు. కానీ.. కొందరు నెటిజన్లు మాత్రం.. ఇది నూతన సంవత్సర వేడుకల సమయంలో తీసినట్లు చిత్రీకరిస్తున్నారు. ఆ వీడియోలో సారా తన స్నేహితులతో కలిసి రోడ్డుపై నడుస్తూ కనిపించింది. అయితే.. ఆమె చేతిలో ఒక సీసా పట్టుకుని ఉంది. అది బీర్ బాటిల్ అని ఆరోపిస్తూ కొంతమంది నెటిజన్లు సారా టెండూల్కర్‌పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాకుండా ఈ వ్యవహారంలోకి సచిన్ టెండూల్కర్ పేరునూ లాగుతూ విమర్శలు గుప్పిస్తున్నారు. సారా... సచిన్ పరువు తీస్తున్నారంటూ నెట్టింట కామెంట్స్ చేస్తున్నారు. ఈ ట్రోల్స్‌పై మరోవైపు.. సారా కు సోషల్ మీడియాలో మద్దతు కూడా లభిస్తోంది. అంతేకాక సచిన్ అభిమానులు తీవ్ర స్థాయిలో ట్రోలింగ్ చేసేవారిపై ఫైర్ అవుతున్నారు. ఆమె వ్యక్తిగత స్వేఛను ప్రశ్నించే హక్కు ఎవరికీ లేదంటూ మండిపడుతున్నారు. 'సారా చేతిలో బాటిల్ ఉంటే.. సచిన్ మద్యం ప్రమోట్ చేస్తున్నట్లు ఎలా అవుతుంది? ఆమె డ్రింక్ తీసుకోకూడదా?' అని ఒక యూజర్ ప్రశ్నించారు. అసలు అది బీరా లేక ఇతర మద్యం బాటిలా అనేది ఎలా చెబుతున్నారంటూ సారాను విమర్శించే వారిపై పలువురు మండిపడుతున్నారు. ఇందులో ట్రోల్ చేయడానికి ఏముందని, అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ఇంకొందరు సారాకు మద్దతుగా నిలుస్తున్నారు.


printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com